అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
మంగళవారం 13 జూన్ 2023 పేజీలు : 04

స్పందనలో 530 అర్జీలు

- స్పందన అర్జీలను నిర్లక్ష్యం చేయకుండా వెంటనే పరిష్కరించాలి
- జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి

మాట్లాడుతున్న కలెక్టర్ ఎం.గౌతమి

అనంతపురం కలెక్టరేట్, జూన్ 12 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా స్పందన కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని స్పందన అర్జీలను నిర్లక్ష్యం చేయకుండా వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవన్‌లో స్పందన కార్యక్రమంలో 530 అర్జీలు వచ్చాయి. జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్, డిఆర్ఓ గాయత్రిదేవి, ఆర్డీఓ మధుసూదన్, డిప్యూటి కలెక్టర్లు కేశవనాయుడు, శ్రీనివాసులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా నలుమూలల నుండి ప్రజలు ఎన్నో వ్యయప్రయాసాలకోర్చి తమ సమస్యల పరిష్కారం కోసం స్పందన కార్యక్రమానికి వస్తుంటారన్నారు. అధికారుల బాధితుల సమస్యలను గుర్తించి వెంటనే వారి సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. అర్జీదారులను కార్యాలయాల చుట్టూ తిప్పుకోకుండా వీలైనంత త్వరగా సమస్యలు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వం స్పందన అర్జీలను నాణ్యతతో పరిష్కరించాలనే ఉద్దేశ్యంతో జిఒ నెంబర్ 69 జారీ చేయడం జరిగిందన్నారు. ప్రతి అధికారి ఈ జిఒను స్పష్టంగా చదివి జిఒలో వున్న మార్గదర్శకాలను అనుసరించి సమస్యలు పరిష్కరించాలన్నారు. స్పందన అర్జీలు క్లియర్ చేసేటప్పుడు పరిష్కార వేదికతో పాటు అర్జీదారునితో మాట్లాడే ఫోటో కూడా అప్‌లోడ్ చేసే అర్జీని క్లియర్ చేయాలని, వివిధ కారణాల వల్ల అర్జీదారుని సమస్య క్లియర్ చేయకపోతే ఎందుచేత పరిష్కరించలేకపోయాము ఈ విషయాన్ని అర్జీదారునికి అర్థమయ్యే విధంగా పరిష్కార నివేదికలో స్పష్టంగా వ్రాయాలని జిఒలో సూచించడం జరిగిందన్నారు. మున్సిపల్, ఎపిఎస్‌పిడిసిఎల్, సర్వే అండ్ లాండ్, తదితర శాఖల ద్వారా వచ్చిన అర్జీలు మెరుగుపడే విధంగా సమస్యలు పరిష్కరించాలని ఆదేశించారు. గడపగడపకు కార్యక్రమం ద్వారా మంజూరైన పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ముఖ్యంగా పంచాయతీ సెక్రటరీ లాగిన్ ద్వారా వచ్చిన అర్జీలను ఆయా ఎంపిడిఒలు త్వరగా పరిష్కరించి వాటిని అప్‌లోడ్ చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కొన్ని సమస్యలను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు.

స్పందనలో పాల్గొన్న కలెక్టర్, జాయింట్ కలెక్టర్

జగనన్నకు చెబుదాం, స్పందనకు సత్వర పరిష్కారం చూపండి

- జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు

స్పందన అర్జీలను స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు

సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు

శ్రీసత్యసాయి జిల్లా, జూన్ 12, ప్రభాతవార్త ప్రతినిధి:

జగనన్నకు చెబుదాం, స్పందన కార్యక్రమాలద్వారా వచ్చేఅర్జీలకు సకాలంలో పరిష్కారం చూపాలని శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు సంబంధిత అధికారులను ఆదేశించారు. పుట్టపర్తి కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన జగనన్నకు చెబుదాం, స్పందన గ్రీవెన్స్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్‌తో పాటు సంయుక్త కలెక్టర్ టి.ఎస్.చేతన్, డిఆర్ఓ కొండయ్య, ఆర్‌డిఓ భాగ్యరేఖ వివిధ శాఖల జిల్లా అధికారులతో కలసి పాల్గొని, జిల్లా నలుమూలల నుండి విచ్చేసిన ప్రజలతో 210 అర్జీలను స్వీకరించారు. అనంతరం డివిజన్, మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ మాట్లాడుతూ, గ్రీవెన్స్‌కు వచ్చే సమస్యలకు నాణ్యమైన పరిష్కారం చూపించాలని, ప్రతి రోజూ మానిటర్ చేస్తుండాలన్నారు. అలాగే జిల్లా వ్యాప్తంగా వివిధ ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులపై ఆయా శాఖ అధికారులతో సమీక్షించి తగిన సలహాలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఓ విజయ్‌కుమార్, హౌసింగ్ పిడి చంద్రమౌళి రెడ్డి, పిఆర్ ఎస్ఇ గోపాల్ రెడ్డి, జిల్లా వ్యవసాయాధికారి సుబ్బారావు, డిఆర్‌డిఎ పిడి నరసయ్య, డిపిఓ విజయ్‌కుమార్, డిఎంఅండ్‌హెచ్‌ఓ డా.ఎస్.వి.కృష్ణారెడ్డి, డిసిహెచ్‌ఎస్ డా.ఎం.టి.నాయక్, పట్టు పరిశ్రమ శాఖ జెడి పద్మమ్మ, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఇ రషీద్ ఖాన్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఎడి రామకృష్ణ, ఎపిఎంఐపి పిడి సుదర్శన్, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి చంద్రశేఖర్, డ్వామా పిడి రామాంజినేయులు, సోషల్ వెల్ఫేర్ శివరంగప్రసాద్, వార్డు సచివాలయ నోడల్ అధికారి శివారెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

తోపుదుర్తి మహిళా సహకార డెయిరీ సమాఖ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న "అమ్మ డెయిరీ"

- జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి చేతుల మీదుగా ఈ నెల 14న ప్రారంభం
- హాజరుకానున్న జిల్లా మంత్రి ఉషాశ్రీచరణ్, డిఐజి, కలెక్టర్, ఎస్‌పి, ఎమ్మెల్యేలు, ఎంపిలు, కార్పోరేషన్ల చైర్మన్లు
- రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి పిలుపు

మాట్లాడుతున్న ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

అనంతపురం, జూన్ 12 ప్రభాతవార్త బ్యూరో

మహిళా పాడి రైతుల ఆర్థికాభివృద్ధి సాధించాలనే మంచి ఉద్దేశ్యంతో "అమ్మ డెయిరీ"ని ఏర్పాటు చేశామని రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి తెలిపారు. అనంతపురం రూరల్ మండలం ఆలమూరు జగనన్న లేఅవుట్ పక్కన తోపుదుర్తి సహకార డెయిరీ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటైన "అమ్మ డెయిరీ"ని ఈ నెల 14వతేదీన ఉదయం 10 గంటలకు జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి చేతుల మీదుగా ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. సోమవారం స్థానిక ఆర్‌అండ్‌బి అతిథిగృహంలో వైసిపి జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్యతో కలిసి ఎమ్మెల్యే విలేకరులతో మాట్లాడారు. గత నాలుగేళ్లుగా కోవిడ్ లాంటి ఎన్నో అవాంతరాలు, ఆర్థిక ఇబ్బందుల వల్ల ఆలస్యమైనా దాతల సహకారంతో డెయిరీని నిర్మించామన్నారు. డెయిరీ సేవలు విస్తృతస్థాయిలో జిల్లా అంతటా ఉపయోగపడాలనే ఉద్దేశ్యంతో అనంతపురం మిల్క్ అసోసియేషన్ (అమ్మ) అనే నామకరణం చేశామన్నారు. "అమ్మ"పాలంత శ్రేష్టం, నాణ్యతగా పాలు వుంటాయని, వ్యాపార ఉద్దేశాలు, లాభాపేక్షతో నడిపేవారు నాణ్యతలేని పాలను విక్రయిస్తారు. అయితే 10 వేల మంది అమ్మలు నడిపే "అమ్మ డెయిరీ" పాలు అమ్మ పాలంత స్వచ్ఛంగా, శ్రేష్టంగా వుంటాయని, అమ్మల ఆధ్వర్యంలో నడిచే ఈ డెయిరీలో కల్తీ వుండదు. నాణ్యత, రుచికరమైన శుద్ధి చేసిన పాలను అందించడమే లక్ష్యమన్నారు. అమ్మ డెయిరీని ప్రజలు ఆశీర్వదించాలని ఆయన కోరారు. డెయిరీ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథులుగా పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఉషాశ్రీచరణ్, విశిష్ట అతిథులుగా డిఐజి అమ్మిరెడ్డి, కలెక్టర్ గౌతమి, ఎస్‌పి శ్రీనివాసరావు, అతిథులుగా ఉమ్మడి జిల్లాలోని తోటి ఎమ్మెల్యేలు, ఎంపిలు, ఎంఎల్‌సిలు, కార్పోరేషన్ల చైర్మన్లు, ఇతర ప్రజా ప్రతినిధులు పాల్గొంటారన్నారు. డెయిరీ ఏర్పాటు పనులు పార్టీ జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య ఆధ్వర్యంలో జరుగుతున్నాయి. రాప్తాడు నియోజకవర్గం నుండి దాదాపు 30 వేల మంది సభ్యులు, రైతులు హాజరుకానున్నారు. "అమ్మ డెయిరీ"లో దాదాపు 10 వేల మంది పాడి రైతులు సభ్యులుగా వున్నారు. రోజు లక్ష లీటర్ల పాలను సేకరించే సామర్థ్యం వుంది. ఏ కార్పోరేట్ డెయిరీకి తీసిపోని విధంగా అధునాతమైన యంత్రాలు ఏర్పాటు చేయించామన్నారు. 25 వేల చదరపు అడుగుల విస్తీర్ణం కలిగిన భవనంలో యంత్రాలు ఏర్పాటు చేశామన్నారు. దాదాపు 20 కోట్ల రూపాయలు విలువైన ఈ డెయిరీని తోపుదుర్తి కుటుంబం ఉచితంగా రాప్తాడు నియోజకవర్గంలోని 10 వేల మంది మహిళా పాడి రైతులకు ఉచితంగా అందచేస్తుందన్నారు. ఇందులో పెట్టుబడిదారులు, వ్యాపారులు లేరు. మహిళా రైతులే కూలీలు. వారి యజమానులు, జిల్లా ప్రజలు ఖర్చు చేసే ప్రతి రూపాయి ఆ మహిళా రైతులకే చెందుతుందన్నారు. నిర్వహణ ఖర్చు పోను ప్రతి రూపాయి వారికే అందుతుందన్నారు. విశిష్టమైన ఆలోచనతో వరంగల్ జిల్లాలోని ములకనూరు డెయిరీ స్ఫూర్తితో దివంగత నేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి కలలను నిజం చేయాలనే ఒక ఆశయంతో ఈ డెయిరీని నిర్మించామన్నారు. రాజశేఖర్‌రెడ్డి తెలంగాణలోని ములకనూరు డెయిరీని రెండు సందర్భాల్లో సందర్శించారు. అలాంటి డెయిరీని పులివెందులలో మహిళల కోసం ఏర్పాటు చేయాలని ఆలోచించారన్నారు. ఈ క్రమంలో ఆ ప్రాంతం నుండి పలువురు మహిళా పాడి రైతులు ములకనూరు వెళ్లి అక్కడ డెయిరీని చూసి వచ్చారన్నారు. దురదృష్టవశాత్తు పెద్దాయన అకాల మరణం చెందారన్నారు. ఆయన ఆశయాన్ని నిలబెట్టాలనే ఉద్దేశ్యంతో తాను, ఎంపి రంగయ్యతో కలిసి ములకనూరు డెయిరీని సందర్శించి సభ్యులతో మాట్లాడామన్నారు. ఆ తరువాత బస్సులో వంద మంది మహిళా రైతులను పిలుచుకెళ్లి చూపించామన్నారు. తరువాత ఏ ఒక్క రూపాయి మహిళలపై భారం పడకుండా దాతల సహకారంతో తోపుదుర్తి కుటుంబం తన సొంత నిధులతో డెయిరీని ఏర్పాటు చేశామని ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి వివరించారు. 2019లో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యే వరకు కూడా లీటరు ఆవుపాలు 20 రూపా యలు మాత్రమే రైతులకు చెల్లిస్తూ మార్కెట్‌లో 49 రూపాయలకు అమ్ముకున్నారు. జగన్‌మోహన్‌రెడ్డి వచ్చిన తరువాత గుజరాత్ పాడి రైతుల ఆధ్వర్యంలో నడుస్తున్న అమూల్ సంస్థను తీసుకొచ్చారు. పోటీగా అమూల్ రాగానే విడతల వారిగా ఇప్పటికి లీటర్ 35 రూపాయలు రైతులకు చెల్లిస్తోంది. అమూల్ సంస్థ చెల్లిస్తోంది కాబట్టి అప్పటి దాకా సిండికేట్‌గా వుంటూ రైతుల కష్టాన్ని, రక్తాన్ని జలగల్లా పిక్కున్న ప్రైవేటు డెయిరీలు కూడా తప్పనిసరిగా పెంచాల్సి వచ్చిందని ఎమ్మెల్యే వెల్లడించారు. జగన్‌మోహన్‌రెడ్డి తీసుకున్న నిర్ణయంతో ఈ రోజు రైతులకు న్యాయం జరుగుతోందన్నారు. సహకార వ్యవస్థను చంద్రబాబు గొంతు నులిమి చంపేశారన్నారు. అదే సహకార వ్యవస్థను పునర్జీవం పోయాలనే ఉద్దేశ్యంతో తాము చేస్తున్న చిరు ప్రయత్నానికి జిల్లా ప్రజలు సహకరించాలని కోరుతున్నామన్నారు. లక్ష లీటర్ల సేకరణ నుండి 10 లక్షల లీటర్లు సేకరించేలా పనిచేస్తామన్నారు. అమూల్‌కు మించి ఒక రూపాయి ఎక్కువగా మద్దతు ధర ఇస్తూ ప్రారంభించబోతున్నామని ఆయన తెలియచేశారు. విలేకరుల సమావేశంలో వైసిపి జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య, వైసిపి నాయకులు ధనుంజయయాదవ్, తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన పరిటాల రవీంద్ర మెమోరియల్ ట్రస్ట్ క్రికెట్ టోర్నమెంట్

- విజేతగా ధర్మవరం టౌన్ జట్టు - మాజీ మంత్రి పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్ చేతుల మీదుగా బహుమతుల ప్రదానం

బహుమతులు ప్రదానం చేస్తున్న మాజీ మంత్రి పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్

అనంతపురం కలెక్టరేట్, జూన్ 12 ప్రభాతవార్త

పరిటాల రవీంద్ర మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాప్తాడు -ధర్మవరం సూపర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ ముగిసింది. గ్రామీణ ప్రాంత క్రీడాకారులను ప్రోత్సహించాలన్న ఉద్దేశ్యంతో మాజీ మంత్రి పరిటాల సునీత, ధర్మవరం నియోజకవర్గం ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్ ఈ పోటీలను నిర్వహించారు. మే 19నుండి మండల కేంద్రాల్లో జరిగిన పోటీలు సోమవారం జరిగిన ఫైనల్ మ్యాచ్‌తో ముగిసింది. రాప్తాడు - ధర్మవరం సూపర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ విజేతగా ధర్మవరం జట్టు నిలిచింది. మొత్తం ఈ పోటీల్లో రెండు నియోజకవర్గాల నుండి 300పైగా జట్లు పాల్గొన్నాయి. వారం రోజులుగా ఆర్టీటి క్రీడామైదానంలో సెమీస్ పోటీలు జరిగాయి. ఈ పోటీల్లో ఫైనల్స్‌లకు ధర్మవరం టౌన్ జట్టు, గొట్లూరు జట్టు చేరాయి. సోమవారం జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో టాస్ గెలిచి బ్యాలింగ్ చేసిన ధర్మవరం టౌన్ జట్టు 15 ఓవర్లలో 5 వికెట్లకు 166 పరుగులు చేసింది. అనంతరం బ్యాటింగ్ చేసిన గొట్లూరు జట్టు 56 పరుగులకే కుప్పకూలింది. దీంతో ధర్మవరం టౌన్ జట్టు రాప్తాడు - ధర్మవరం మిగతా 4 లో

రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ పాలనలో పురోగమణ దిశగా రాష్ట్రం- ఎమ్మెల్యే

వినూత్న రీతిలో ఎడ్లబండిలో గడపగడపలో పాల్గొన్న ఎమ్మెల్యే

కదిరి, డిసెంబర్ 12, ప్రభాతవార్త :

రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో రాష్ట్రం పురోగమణదిశగా ముందుకు దూసుకుపోతోందని కదిరి ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్ధారెడ్డి తెలిపారు. ఇందులో భాగంగ సోమవారం కదిరి మండలంలోని పట్నం గ్రామ సచివాలయ పరిధిలోని రామవారిపల్లితాండా, వీరేపల్లిపేట, యేటిగడ్డతాండాలో ఎమ్మెల్యే ఆధ్వర్యంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జోరువానను సైతం లెక్కచేయక ఎద్దుల బండిలో గ్రామప్రజలతో మమేకమై కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామస్తులు ఆయనకు పూలమాలలు వేసి మంగళహారతులతో ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా పట్నం చెరువుకింద పంటలు పెట్టుకునేందుకు నీటిని విడుదల చేయాలని రైతులు కోరగా ఎమ్మెల్యే స్పందించి సంబంధిత ఇరిగేషన్ అధికారులతో మాట్లాడి ఈ నెల 15వ తేదీన తూములు ఎత్తి నీటిని విడుదల చేయడానికి తగిన ఏర్పాట్లు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. పోజిషన్ సర్టిఫికెట్‌లు అర్హులైన వారందరికీ ఇవ్వాలని విఆర్ఓను ఆదేశించారు. గ్రామాల్లో సిమెంటు రోడ్లు వేయించాలని కోరగా వీధులలో ఇంకా మిగిలిపోయిన రోడ్ల నిర్మాణాలకు ఎస్టిమేట్లు సిద్ధం చేయాలని ఇంజనీరింగ్ అసిస్టెంట్‌ను ఆదేశించారు. గ్రామాల్లో అదనపు విదు ్యత్ స్థంబాలు ఏర్పాటు చేయాలని ట్రాన్స్‌కో ఇంజనీర్‌కు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే సిద్ధారెడ్డి మాట్లాడుతూ ప్రజలతో మమేకమై వారి సమస్యలను ప్రత్యక్షంగా తీర్చడానికే రాష్ట్ర ముఖ్యమంత్రి గడపగడపకు మనకార్యక్రమాని ్న ప్రవేశపెట్టి అమలు చేశారన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఏమేరకు చేరువఅయ్యాయో తెలుసుకునేందుకు మంచి వేదికగా ఈ కార్యక్రమం ఉపయోగపడుతుందన్నారు. ప్రజల వద్దకు పాలనను తీసుకువచ్చి నిజమైన లబ్దిదారులకు లబ్ధి చేకూరే విదంగా సంక్షేమ ఫలాలను ఇంటి వద్దకే చేరుస్తున్న ఘనత తమ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి తోట అమర్నాథ్‌రెడ్డి, జిడ్పిటిసి రాధాబాయి, వైస్‌ఎంపిపి ఆనంద్‌నాయక్, అగ్రిబోర్డు జిల్లా సభ్యులు సుధీర్‌రెడ్డి, కన్వీనర్ ఓంప్రకాష్; రాష్ట్ర మైనార్టీ నాయకులు తొట్లిపల్లి మైనుద్దీన్, జైనుల్లా, మార్కెట్ యార్డ్ చైర్మెన్ ఇంద్రారెడ్డి పాల్గొన్నారు.

ఇంటి పట్టా ...చేతికందేదెట్టా..!

- మూడున్నర దశాబ్దాలుగా నివాసితుల నిరీక్షణ - చిక్కుముడిలో యాడికి ఆసుపత్రి కాలనీ

ఆసుపత్రి కాలనీలో వెలసిని పక్కా భవనాలు, ఏళ్ల తరబడి ఎదురుచూస్తున్న కాలనీవాసులు


ఆసుపత్రి కాలనీ లేఔట్

తాడిపత్రి,జూన్12,ప్రభాతవార్తః

తాడిపత్రి నియోజకవర్గం యాడికి మండల కేంద్రంలోని ఆసుపత్రి కాలనీ వాసుల కష్టాలు మూడున్నర దశాబ్దాలుగా వారితోకలిసి కాపురం చేస్తున్నాయి. సరిగ్గా మూడున్నర దశాబ్దాల క్రితం మాలవీధికి చెందిన గూడులేని పేదకుటుంబాలు ఆసుపత్రి సమీప ఖాలీ స్థలంలో పూరిగుడిసెలు నిర్మించుకొని ఆసుపత్రి కాలనీగా నామకరణం చేసుకున్నాయి. అప్పట్లో అధికారులెవరూ అభ్యంతరాలు చెప్పకపోవడంతో ఆవాసాలు కూడా పెరిగాయి. తీరా ఇళ్లపట్టాలు అడిగేసరికి అధికారులు, పాలకులు దాటవేస్తూ చేతులెత్తేస్తున్నారు.ఇళ్ల పట్టాలు చేతికందక ఆయాకుటుంబాలన్నీ అయోమయస్థితిలోపడిపోయాయి. ఈకాలనీ స్థలం సమస్యతేలక సంకటస్థితి నెలకొంది. ఇంటిపన్నులు,కరెంటు బిల్లులు, రేషన్ కార్డులు, ఆధార్‌కార్డులున్నా..ఇళ్ల పట్టాలకు దిక్కులు చూడాల్సిన దుస్థితి నెలకొంది.

:మారుతున్న పాలకులు..మారని 700 మంది ఓటర్ల తలరాతలు..!

తాడిపత్రి నియోజకవర్గం యాడికి ఆసుపత్రి కాలనీ సర్వే నంబర్లు 525-ఎ,525-సి లుగా భావిస్తున్న 1.91 ఎకరాల విస్తీర్ణంలో 80వ దశకంలో ఆసుపత్రి కాలనీ ఏర్పాటైంది. యాడికిలోని మాలవీధితో పాటు యాడికిలోని పలు కాలనీల నుంచి వచ్చిన నిరుపేద కుటుంబాలు ఆవాసాలు ఏర్పాటు చేసుకున్నాయి. యాడికి మేజర్ పంచాయతీగా ఏర్పాటయ్యాక కాలనీలో రోడ్లు,వీధి దీపాలు, నీటి సౌకర్యం వంటివి సమకూరాయి. అయితే పట్టాల కోసం దరఖాస్తు చేసుకుంటే ఈ స్థలం ప్రయివేటు వ్యక్తులదంటూ మూడున్నర దశాబ్దాలుగా యంత్రాంగం మెలికలు పెడుతోంది. దాతలు కాప్సే నాగోజప్ప జిల్లా బోర్డుకు రిజిష్టరు మూలకంగా వ్రాసి ఇచ్చినట్లు ఆర్‌హెచ్ నఖలు తెలుపుతోందంటూ కాలనీవాసులు తమ వాదనను వినిపిస్తూనే ఉన్నారు. ఇంటి పట్టాల కోసం దాదాపు 181 కుటుంబాలకు చెందిన 700 మందికి పైగా ఓటర్లు పాలకులు, అధికారుల చుట్టూ తిరుగుతున్నా ప్రయోజనం లేకుండా పోయింది. ఎన్నికలొచ్చినప్పుడల్లా ఈ సారి చూస్తాం..చేస్తామంటూ కాలయాపన చేస్తున్నారని నాయకులపై కాలనీ వాసులు మండిపడుతున్నారు.

: బ్రహ్మయ్య రాతకు చుక్కెదురు..!

2018 ఫిబ్రవరిలో ఆసుపత్రి కాలనీవాసులు కలెక్టరు మిగతా 4 లో

రాష్ట్ర అభివృద్ధిని విస్మరించిన బిజెపికి సిఎం జగన్ గురించి మాట్లాడే అర్హత లేదు

- వైసిపి రాష్ట్ర కార్యదర్శి గౌస్‌బేగ్

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న వైసిపి నేతలు

అనంతపురం సిటి, జూన్ 12, ప్రభాతవార్త :

విభజన హామీలను తుంగలో తొక్కి రాష్ట్ర అభివృద్ధిని విస్మరించిన బిజెపికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని విమర్శించే అర్హత లేదని వైసిపి రాష్ట్ర కార్యదర్శి, రాష్ట్ర మైనార్టీ కార్పోరేషన్ డైరెక్టర్ గౌస్‌బేగ్ పేర్కొన్నారు. జిల్లా వైకాపా కార్యలయంలో ఆయన వైసిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఆలమూరు శ్రీనివాసరెడ్డితో కలిసి సోమవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తొమ్మిదేళ్ల పాటు కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి తమ పాలన గురించి సమావేశాలు ఏర్పాటు చేసుకుంటున్న నేపథ్యంలో బిజెపి అగ్ర నేతలు అమిత్‌షా, జేపి నడ్డాలు రాష్ట్రంలో నిర్వహించిన సమావేశాలలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పట్ల వైసిపి ప్రభుత్వంపై చేసిన విమర్శలు వారు ఈ సందర్భంగా ఖండించారు. బిజేపి నరేంద్రమోది నాయకత్వంలో 9 ఏళ్ల పాలనలో నాలుగేళ్ల పాటు రాష్ట్రంలో నాటి టిడిపి ప్రభుత్వంలో భాగస్వామిగా ఉన్న విషయాన్ని వారు ఈ సందర్భంగా గుర్తు చేశారు. టిడిపి పాలనలో జరిగిన అవినీతిలో బిజేపికి భాగస్వామ్యం లేదా నని వారు ప్రశ్నించారు. కేంద్ర బిజేపి నేతలు నిర్వహించిన సమావేశంలో టిడిపి కోవర్టులైన సుజనాచౌదరి, సిఎం రమేష్, టీజి వెంకటేష్; పురందరేశ్వరిని పక్కన పెట్టుకుని టిడిపి కోవర్టు ఇచ్చిన స్క్రిప్టును చదివారే తప్ప వాస్తవాలను గుర్తించలేక పోయారన్నారు. టిడిపి కోవర్టుల మాయ నుండి బిజెపి జాతీయ నేతలు బయటకు వస్తే రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ పాలన, అవినీతి రహిత పాలన కన్పిస్తుందన్నారు. బిజెపి నేతలు అవాస్తవాలు ప్రచారం చేస్తే కర్నాటక తరహాలో కేంద్రంలో కూడా బిజేపి అధికారంలోకి రాకుండా ప్రజలు తిప్పికొడతారని వారు ఈ సందర్భంగా హెచ్చరించారు.

అర్హులైన వారికి ఇంటి స్థలాలు ఇవ్వాలి

- తహశీల్దార్‌కు వినతిపత్రం అందచేసిన సిపిఐ నాయకులు

డిప్యూటి తహశీల్దార్‌కు వినతిపత్రం అందచేస్తున్న సిపిఐ నాయకులు

లేపాక్షి, జూన్ 12 ప్రభాతవార్త : అర్హులైన వారికి ఇంటి స్థలాలు కేటాయించాలని కోరుతూ మండల కేంద్రమైన లేపాక్షిలో సిపిఐ మండల కార్యదర్శి శివప్ప ఆధ్వర్యంలో డిప్యూటి తహశీల్దార్‌కు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లేపాక్షిలో ఇళ్లులేని నిరుపేదలు చాలా మంది వున్నారని బాడుగలు కట్టలేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇంటిస్థలాలు లేనివారికి ఇంటిస్థలం మంజూరు చేయాలన్నారు. జగనన్న ఇళ్ల రూపంలో అనేక మందికి ఇచ్చారు గాని లేపాక్షిలో 70మంది అర్హులువున్న ఇంటిస్థలం ఇవ్వకపోవడం విచారించతగ్గ విషయమన్నారు. ఇప్పటికైనా ఇళ్లు లేని పేదలను గుర్తించి ఇంటి స్థలాలు మంజూరు చేయాలని ఆయనకోరారు. ఈకార్యక్రమంలో నారాయణరెడ్డి, గౌతమ్ కుమార్, బాలు,నరసింహారెడ్డి, సిపిఐ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి కూలీలకు గడ్డపారలు పంపిణీ

గడ్డపారలు అందచేసిన దృశ్యం

లేపాక్షి, జూన్ 12 ప్రభాతవార్త : మండల కేంద్రంలో సోమవారం స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ప్రవీణ్‌కుమార్, రాజప్ప గత వారం రోజుల నుండి ఉపాధి హామీ కూలీల కోసం పనిముట్లు పంపిణీ చేయాలని స్థానిక ఎంపిడిఒ, ఎపిఒతో సంప్రదించగా వెంటనే పనిముట్లు పంపిణీ చేయాలని అనేక సంవత్సరాల నుండి పనిముట్లు పంపిణీ చేయడంలేదని కావునా వెంటనే పంపిణీ చేయాలని డిమాండ్ చేయగా స్పందించిన అధికారులు దాదాపు 200 గడ్డపారలను ఉపాధి కూలీలకు అందచేశారు. ఇందులో భాగంగా సోమవారం కంచిసముద్రం, లేపాక్షి, కొండూరు, సిరివరం పంచాయతీలకు పంపిణీ చేశారు. కూలీలకు వ్యవసాయ కార్మిక సంఘం నాయకులైన ప్రవీణ్‌కుమార్, రాజప్పకు కూలీలు ఎన్నో సంవత్సరాల నుండి ఇవ్వని పనిముట్లను ఇవ్వడంతో నాయకులకు అభినందనలు తెలిపారు.

తాగుడుకు బానిసై వ్యక్తి ఆత్మహత్య

మృతి చెందిన గొల్ల నరసింహప్ప

బ్రహ్మసముద్రం జూన్ 12 ప్రభాతవార్త, : మండలంలోని గుడిపల్లి గొల్లలదొడ్డి గ్రామంలో నివసిస్తున్న గొల్ల నరసింహప్ప(72) తాగుడుకు బానిపై అత్మహత్య చేసుకొన్నట్టు యస్ తెలిపారు.మృతి చెందిన నరసింహప్ప గత కొన్ని సంవత్సరాలుగా తాగుడుకు బానిపై తాగుడుకు డబ్బులు దొరకలేదని అదివారం తన ఇంటి పక్కనేవున్న మునగచెట్టుకు ఉరివేసుకొని అత్మహత్య చేసుకొన్నట్టు యస్ఐ పరశురాముడు తెలిపారు.ఇతనికి ఇద్దరు కూతుళ్ళు వున్నారు.

కళాశాలకు రస్తా కల్పించాలని తహశీల్దార్‌కు వినతి

వినతి పత్రం అందిస్తున్న దృశ్యం

కంబదూరు,జూన్ 12,ప్రభాతవార్త: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలకు రస్తా కల్పించాలని ఎస్సీ జేఏసీ మండల అధ్యక్షుడు డాబా రమేష్ ఆధ్వర్యంలో జోగా కాలనీ వాసులు,విద్యార్థులు సోమవారం స్పందన గ్రీవెన్స్‌లో మండల తహశీల్దార్ నయాజ్ అహ్మద్‌కు వినతి పత్రం అందజేశారు. కంబదూరు గ్రామ రెవెన్యూ పరిధిలో 251,252 సర్వే నెంబర్లలో గత 10 సంవత్సరాల నుంచి కళాశాలకు,హాస్టల్‌కు రస్తా ఉండేదనీ అయితే కొద్ది రోజుల క్రీతం ఆ భూమి తమదేననీ సంబంధించిన భూ యజమానులు కళాశాలకు వెళ్లె దారికి అడ్డంగా రాళ్ళను బాతి పూర్తిగా మూసేశారనీ ఆర్జీలో పేర్కొన్నారు.మరో వైపు జోగి కాలనీ వాసులు నిత్యావసర వస్తువులను తెచ్చుకోనెందుకు ఊరిలోకి వెళ్ళాలంటే అవస్థలు తప్పడం లేతని తెలిపారు. వెంటనే రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోని,రస్తా కల్పించాలని డిమాండ్ చేశారు.విజయ్ కుమార్,ఎస్సీ,ఎస్టీ జేఏసీ మండల ప్రధాన కార్యదర్శి నాగరాజు,జోగి కాలనీ వాసులు బైరెప్ప,హనోక్,అంజి,ధనుంజయ తదితరులు పాల్గొన్నారు.

కంబదూరు ఎంపిడిఓగా బాధ్యతలు చేపట్టిన సుధాకర్ రాజు

ఎంపిడిఓ సుధాకర్ రాజు

కంబదూరు,జూన్ 12,ప్రభాతవార్త: మండల ఎంపిడిఓగా సుధాకర్ రాజు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. కర్నూలు జిల్లా చిప్పగిరి మండలం ఎంపిడిఓగా పనిచేస్తున్న ఆయన బదిలీపై కంబదూరుకు వచ్చినట్లు తెలిపారు.ఏఓ ఆంజనేయులు కొన్ని రోజులు ఇంచార్జ్ గా పనిచేశారు.అయితే ఏఓ ఆంజనేయులు నూతన ఎంపిడిఓ సుధాకర్ రాజుకు సోమవారం బాధ్యతలు అప్పగించారు.బాధ్యతలు చేపట్టిన సుధాకర్ రాజుకు కార్యలయ సిబ్బంది ఘనంగా స్వాగతం పలికి పూలమాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

జగనన్న విద్యాకానుక కిట్లు పంపిణీ

విడపనకల్లు, జూన్ 12 ప్రభాతవార్త

మండలంలోని దోనేకల్లులోని ఉన్నత ప్రాథమిక పాఠశాలలో పాఠశాల పేరెంట్స్ కమిటీ చైర్మన్ సోమలింగా ఆధ్వర్యంలో జగనన్న విద్యాకానుక కిట్లు సోమవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి సర్పంచు పేట్లో ఎర్రమ్మ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సర్పంచు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విద్యారంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. తల్లిదండ్రులకు పిల్లల విద్యాభ్యాసం భారం కాకుండా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమ్మఒడి పథకం ద్వారా నేరుగా తల్లుల ఖాతాల్లోకి డబ్బులు వేస్తున్నారన్నారు. విద్యాకానుక కింద అందచేసిన పుస్తకాలు, దుస్తులు, బూట్లు, బ్యాగులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు షాకీనబీ, పాఠశాల పేరెంట్స్ కమిటీ వైస్‌చైర్మన్ వన్నూరస్వామి, ఎంపిటిసి పేట్లో లక్ష్మి, వైసిపి నాయకులు రాంబాబు, సురేష్, మల్లికార్జున, ప్రకాష్, శివకుమార్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యాకానుక కిట్లను అందచేస్తున్న సర్పంచు పేట్లో ఎర్రమ్మ

జగన్న ఆణిముత్యాలు ప్రతిభా పురస్కారాలు పంపిణీకి సిద్ధం -డిఇఓ

డిఇఓ రంగస్వామి

కొత్తచెరువు, జూన్ 12, ప్రభాతవార్త : శ్రీసత్యసాయి జిల్లా వ్యాప్తంగా రాష్ట్ర ప్రభుత్వం 10వ తరగతి, ఇంటర్మీడియట్‌లలో అత్యుత్తమ్మ ప్రతిభ కనబరచిన విద్యార్థినీ, విద్యార్థులకు జగనన్న ఆణిముత్యం పథకం క్రింద ప్రతిభా పురస్కారాలను ప్రదానం చేసేందుకు సర్వం సిద్ధం చేసినట్లు శ్రీసత్యసాయి జిల్లా ఇన్‌చార్జ్ డిఇఓ రంగస్వామి తెలియజేశారు. నియోజకవర్గం, జిల్లా, రాష్ట్ర స్థాయిలలో పురస్కారాలు అందించడం జరుగుతుందని, ఈ నెల 15వ తేదిన శ్రీసత్యసాయి జిల్లాలో అన్ని నియోజకవర్గాల్లోను, 17వ తేదిన సత్యసాయి జిల్లా కేంద్రంలో, 20వ తేదిన రాష్ట్ర స్థాయిలో ప్రతిభాపురస్కారాలు ప్రదానం చేయనున్నట్లు తెలియజేశారు. నియోజకవర్గ స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరచిన ముగ్గురు విద్యార్థులకు ప్రథమ బహుమతిగా రూ.15,000లు, ద్వితీయ బహుమతి రూ.10,000లు, తృతీయ బహుమతి రూ.5,000లు, మెమెంటో, మెడల్, ప్రతిభాపురస్కాం ఇవ్వడం జరుగుతుందన్నారు. అలాగే ఇంటర్మీడియట్‌లో ప్రతి గ్రూపులో ముగ్గురికి ప్రథమ బహుమతి రూ.15,000లు, జిల్లా స్థాయిలో 10వ తరగతి యందు ప్రతిభ కనబరచిన విద్యార్థులకు ప్రథమ బహుమతిగా రూ.50,000లు, ద్వితీయ బహుమతిగా రూ.30,000, తృతీయ బహుమతిగా రూ.15,000లు ప్రదానం చేస్తారన్నారు. అలాగే ఇంటర్మీడియట్‌లో జిలా స్థాయిలో ప్రతి గ్రూపులో అత్యంత ప్రతిభ కనబరచని విద్యార్థుకలు రూ.50 వేల చోప్పున అందజేయడం జరుగుతుందన్నారు. ఆయా విద్యార్థులు చదివిన పాఠశాలలు, కళాశాలల్లో ప్రధానోపాధ్యాయులు, ప్రిన్సిపాల్‌లు మెమెంటోలు, దశ్శాలువలతో సత్కరిస్తారన్నారు.

సమస్యలకు సరైన పరిష్కారం చూపండి

స్పందన ఫిర్యాదులు స్వీకరిస్తున్న ఎస్.పి. ఎస్.వి.మాధవ రెడ్డి

పుట్టపర్తి, జూన్ 12, ప్రభాతవార్త : స్పందన కార్యక్రమం ద్వారా అందే ఫిర్యాదులలో పోలీస్ పరిధిలో చట్టపరమైన సమస్యలకు తక్షణమే సరైన పరిష్కారం చూపాలని శ్రీసత్యసాయి జిల్లా ఎస్.పి. ఎస్.వి.మాధవ రెడ్డి సంబంధిత పోలీస్ అధికారులకు సూచించారు. సోమవారం జిల్లా నలుమూలల నుండి విచ్చేసిన ప్రజల నుండి 59 అర్జీలను ఎస్‌పి స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజల సమస్యలను సావధానంగా విని సంబంధిత స్టేషన్ అధికారులతో ఫోన్‌చేసి త్వరగా పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌పితో పాటు అదనపు ఎస్‌పి ఎన్.విష్ణు, దిశ సిఐ యతేంద్ర, లీగల్ అడ్వైజర్ సాయినాథ్ రెడ్డి, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

నేటి నుండి పదవతరగతి సప్లిమెంటరీ పరీక్షల ముల్యాంకనం

కొత్తచెరువు, జూన్ 12, ప్రభాతవార్త : శ్రీసత్యసాయి జిల్లా కొత్తచెరువు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర బాలికల ఉన్నత పాఠశాలల్లో పదవతరగతి పరీక్షలకు సంబంధించి మూల్యాంకనంను నేడు మంగళవారం నుండి అనగా, ఈ నెల 13,14వ తేదీల్లో నిర్వహించబడునని జిల్లా ఇన్‌చార్జ్ విద్యాశాఖ అధికారి రంగస్వామి ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రెండు రోజుల పాటు జరిగే ఈ మూల్యాంకనానికి 500 మంది ఉపాధ్యాయులు విచ్చేస్తున్నట్లు తెలియజేశారు. ఈ సందర్భంగా అన్ని మౌళికసదుపాయాలు కల్పించనున్నట్లు తెలియజేశారు. స్పాట్ వ్యాల్యుషన్ పొందిన ఉపాధ్యాయులందరినీ ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తప్పనిసరిగా రిలీవ్ చేయవసిందిగా డిఇఓ తెలియజేశారు. ఈ స్పాట్ వ్యాల్యుషన్‌కు గైర్హాజరయ్యే ఉపాధ్యాయులపై చర్యలు తప్పవన్నారు.

1735 లీటర్ల మద్యం ధ్వంసం

గుట్కా ప్యాకెట్లను కాల్చివేస్తున్న దృశ్యం

చిలమత్తూరు, జూన్ 12 ప్రభాతవార్త : ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సెబ్ ఇన్‌స్పెక్టర్ సిబ్బందితో కలిసి దాడులు జరిపి 19 అక్రమ మద్యం కేసుల్లో పట్టుబడిన మద్యాన్ని సోమవారం ధ్వంసం చేశారు. ఇందులో భాగంగా దాదాపు 6.94 లక్షల రూపాయల విలువైన 1735 లీటర్ల మద్యాన్ని ట్రాక్టర్‌తో ధ్వంసం చేశారు. అదేవిధంగా 10 కేసుల్లో పట్టుబడిన 35 వేల రూపాయల విలువైన గుట్కాను కాల్చివేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ శ్రీనివాసులు, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు విద్యా కానుక పంపిణీ

కిట్లను అందచేస్తున్న మండల ఉపాధ్యక్షురాలు

అగళి, జూన్ 12 ప్రభాతవార్త : మండలంలోని ఇరిగేపల్లి ఉన్నత పాఠశాల, అగళి ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు జగనన్న విద్యాకానుక కిట్లను సోమవారం అందచేశారు. ఈ సందర్భంగా జెడ్‌పిటిసి ఉమేష్ మాట్లాడుతూ ప్రభుత్వ అందచేస్తున్న విద్యాకానుక కిట్లను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలియచేశారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షురాలు గాయత్రి, హేమంత్, జెడ్‌పిటిసి ఉమేష్, ఎంఇఒ గోపాల్, ప్రధానోపాధ్యాయులు రవికుమార్, వరదరాజులు, పిడి సంజీవరాయుడు, తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచ బాలకార్మిక వ్యతిరేక దినోత్సవంపై ర్యాలీ

అగళి, జూన్ 12 ప్రభాతవార్త : మండల కేంద్రమైన అగళిలో ప్రపంచ బాలకార్మిక వ్యతిరేక దినోత్సవంపై సోమవారం ర్యాలీ నిర్వహించారు. అగళి పురవీధుల్లో ర్యాలీ చేస్తూ బస్టాండ్ ప్రాంతలో మానవహారంగా ఏర్పడి ప్రతిజ్ఞ చేశారు. మండల కంద్రంలోని ఎంపిడిఒ కార్యాలయం నుండి అగళి పురవీధుల్లో ప్రపంచ బాలకార్మిక వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ర్యాలీ చేపట్టారు. ఈ ర్యాలీలో ఎంపిడిఒ నరేంద్రకుమార్, డిప్యూటి తహశీల్దార్ సుబ్బారావు, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ లీలావతి, పంచాయతీ కార్యదర్శులు, అంగన్‌వాడివర్కర్లు, ఆశావర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

పెంచిన విద్యుత్ చార్జీలపై సిపిఐ నిరసన

పుట్టపర్తిటౌన్, జూన్ 12, ప్రభాతవార్త : విద్యుత్ చార్జీలు విపరీతంగా పెంచి సామాన్యుల నడ్డీ విరుస్తున్నారని, వెంటనే తగ్గించాలని సిపిఐ ఆధ్వర్యంలో ఆ పార్టీ శ్రేణులు నిరసన వ్యక్తం చేశారు. సోమవారం పుట్టపర్తి విద్యుత్ డివిజన్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా పార్టీ నియోజకవర్గం కార్యదర్శి ఆంజనేయులు మాట్లాడుతూ, ట్రూ అప్ చార్జీల పేరుతో వైసిపి ప్రభుత్వం ప్రజలను దోపిడి చేస్తోందన్నారు. వైసిపి ప్రభుత్వం ఈ నాలుగేళ్ళలో 9 సార్లు విద్యుత్ చార్జీలు పెంచిందన్నారు. జగన్ పాదయాత్రలో విద్యుత్ చార్జీలు పెంచమని హామీ ఇచ్చి ఇప్పుడు ఇష్టారాజ్యంగా చార్జీలు పెంచడంతో మాట తప్పిన ఘనత ముఖ్యమంత్రిజగన్‌కే దక్కుతుందన్నారు. ప్రజలు విద్యుత్ బిల్లులు ముట్టుకుంటేనే షాక్‌కు గురవుతున్నారన్నారు. ఇప్పటికైనా పెంచిన చార్జీలు తగ్గించకుంటే ప్రజలే ఈ ప్రభుత్వానికి తగిన బుద్ధిచెబుతారని హెచ్చరిం చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి వెంకటనారాయణ, బాషా, ఎఐటియుసి జిల్లా నాయకుడు గౌస్, మహిళా సంఘం కార్యదర్శి జయలక్ష్మి, చెన్నమ్మ, భవాని, రెడ్డమ్మ, తదితరులు పాల్గొన్నారు.

మండల తహశీల్దార్‌ను సన్మానించిన వైకాపా నాయకులు

తహశీల్దార్‌ను సన్మానిస్తున్న దృశ్యం

విడపనకల్లు, జూన్ 12 ప్రభాతవార్త : నూతనంగా విడపనకల్లు మండలానికి బదిలీపై వచ్చిన తహశీల్దార్ ఈరమ్మను సోమవారం మండల వైకాపా నాయకులు, ఎస్‌సి, ఎస్‌టి జిల్లా నాయకులు సుంకన్న మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాల్తూరు వెంకటేష్, మాళాపురం రామాంజినేయులు, హనుమంతు, తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ ధరల పెంపును ఖండిస్తూ వ్యాపారుల ప్రతిఘటన

విద్యుత్ ధరలు పెంచడం పట్ల షాపులు బంద్ చేసి నిరసన తెలిపిన కాళమ్మబజార్ వ్యాపారులు

బళ్లారి, జూన్12, ప్రభాతవార్త ; రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల విద్యుత్ చార్జీలు పెంచడంతో ఇబ్బడి ముబ్బడిగా విద్యుత్ బిల్లులు రావడంతో ఆందోళనచెందిన నగరంలోని పలువురు వ్యాపారులు నిరసన తెలుపుతూ తమ దుకాణాలను, వ్యాపార లావాదేవీలను బంద్ చేసి ప్రతిఘటన చేపట్టారు. స్థానిక కాళమ్మబజార్, బ్రాహ్మీణ్ స్ట్రీట్, తేరుబజార్‌లోని పలు దుకాణాలు, వస్త్ర వ్యాపారులు మూకుమ్మడిగా తమ షాపులను షట్టర్‌లు వేసి బంద్ చేసి జిల్లాధికారి కార్యాలయం వద్దకు చేరుకొని పెంచిన విద్యుత్ ధరలను తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ నినాదాలు చేశారు. ఒకవైపు రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం గ్యారంటీ యోజనల కింద గృహజ్యోతి యోజనలో 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ప్రకటన చేసిందని, మరొకవైపు విద్యుత్ ధరలు పెంచి ప్రజలపై మోయలేని భారం మోపిందని, దీంతో తాము వ్యాపారాలు ఎలా చేసుకోవాలని, ప్రతినెలా వచ్చే బిల్లు ధరకు రెట్టింపు బిల్లును తాము ఈసారి చూడాల్సి వచ్చిందని, దీంతో తమ వ్యాపారాలు ఎలా జరుగుతాయని, కరెంట్ బిల్లులకే తమ సంపాదనపోతే ట్యాక్సులు ఎలా కట్టాలని, కుటుంబ పోషణ ఎలా చేసుకోవాలని వారు వాపోయారు. స్వచ్ఛందంగా షాపులు బంద్ చేసి తాము ప్రతిఘటన చేపట్టినట్లు నగరంలోని వ్యాపారులంతా ఇలాగే ఆందోళన చేపట్టాలని వారు విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వానికి రాసిన వినతి పత్రాన్ని జిల్లాధికారి కార్యాలయం అధికారికి అందజేశారు. పెంచిన విద్యుత్ ధరలు తక్షణమే తగ్గించకపోతే తమ ఆందోళన తీవ్రస్థాయిలో ఉంటుందని వ్యాపారులు హెచ్చరించారు.

కాంగ్రెస్ కార్యాలయంలో మేయర్ త్రివేణికి సత్కారం

కాంగ్రెస్ కార్యాలయంలో మేయర్ త్రివేణిని సన్మానిస్తున్న డీసీసీ అధ్యక్షుడు మహ్మద్‌రఫిక్ తదితర పదాధికారులు

బళ్లారి, జూన్ 12, ప్రభాతవార్త ; బళ్లారి మహానగరపాలికె నూతన మేయర్‌గా ఎన్నికైన డి.త్రివేణిని జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో సోమవారంనాడు ఆత్మీయ సన్మానంతో సత్కరించారు. డీసీసీ అధ్యక్షుడు జి.ఎస్.మహ్మద్‌రఫిక్ తదితర పదాధికారులు మేయర్ త్రివేణికి శాలువా కప్పి పూలమాలలు వేసి అభినందనలు తెలిపారు. చిన్న వయస్సులోనే మేయర్‌గా ఎన్నికైన త్రివేణి బళ్లారి నగరం అభివృద్ధికి కృషి చేస్తారని పేర్కొన్నారు. అలాగే పార్టీ నుంచి ఎన్నికైన ప్రజాప్రతినిధులు పార్టీ కార్యాలయానికి ఆయా సందర్భాల్లో తప్పనిసరిగా హాజరుకావాలని, పార్టీ నియమ, నిబంధనలు అనుసారం తాను పార్టీ కార్యాలయాన్ని సందర్శిస్తున్నట్లు, పార్టీ నాయకులతో సమాలోచనలు జరుపుతానని త్రివేణి పేర్కొన్నారు. మహానగరపాలికెలో ప్రజల సమస్యలతో పార్టీ కార్యకర్తలు, నాయకులు వచ్చి తనదృష్టికి తెస్తే ఆ మేరకు తాను పరిష్కరించేందుకు అవకాశం ఇవ్వాలని కోరారు. డీసీసీ అధ్యక్షుడు జి.ఎస్.మహ్మద్‌రఫిక్ మాట్లాడుతూ త్రివేణి తండ్రి సూరి గతంలో మహానగరపాలికె కార్పొరేటర్‌గా ఉత్తమరీతిలో సేవలు అందించారని, మారిన రిజర్వేషన్ ప్రకారం తన కుమార్తె త్రివేణిని సదరు వార్డులో కార్పొరేషన్ ఎన్నికల్లో పోటీ చేయించి గెలిపించారని చెప్పారు. ఈ సందర్భంలో జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శాంతినోహావిల్సన్, డి.ఆయాజ్‌అహ్మద్, ఐఎన్‌టీయూసీ నాయకుడు కె.తాయప్ప, కార్పొరేటర్ జబ్బర్‌సాబ్, కాంగ్రెస్ నాయకులు డి.సూరి, అతిక్‌అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

గెస్ట్ లెక్చరర్లకు గౌరవ వేతనాలు విడుదల చేయాలని మంత్రికి వినతి

రాష్ట్ర ప్రాథమిక, ఉన్నత విద్యాశాఖ మంత్రి మధుబంగారప్పకు వినతి పత్రం అందజేస్తున్న గెస్ట్ లెక్చరర్లు

బళ్లారి, జూన్12, ప్రభాతవార్త ; ప్రభుత్వ పీయూ కాలేజీల్లో అతిథి అధ్యాపకులుగా పని చేస్తున్న వేలాది మందికి గత కొన్ని నెలలుగా గౌరవ వేతనాలు అందడంలేదని, తక్షణమే వేతనాలు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర ప్రాథమిక, ఉన్నత విద్యాశాఖ మంత్రి మధుబంగారప్పకు వినతి పత్రం అందజేశారు. పీయూ కాలేజీల అతిథి అధ్యాపకుల సంఘం పదాధికారులు మంత్రి మధుబంగార ప్పను కలిసి వినతి పత్రం అందజేసి తమ సమస్యలు పరిష్కరించాలని కోరారు. గెస్ట్ లెక్చరర్ల నియామకంలో సేవా అనుభవం గల అధ్యాపకులకు ప్రాధాన్యం కల్పించి అనంతరం మెరిట్ ప్రాతిపదికపై నియామకాలు జరిగేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. పెండింగ్‌లో ఉన్న గౌరవ వేతనాలు విడుదల చేసి కుటుంబ పోషణకు భారంగా ఉన్న తమను ఆదుకోవాలని కోరారు. ఇందుకు స్పందించిన విద్యాశాఖ మంత్రి త్వరలోనే వేతనాలు అందేవిధంగా చర్యలు తీసుకుంటామని వినతి పత్రంలో పేర్కొన్న డిమాండ్లపై కమిటీ ఏర్పాటు చేసి ఆ మేరకు సిఫారసు చేసిన అంశాలను పరిగణించి పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారని సంఘం తరపున నేతృత్వం వహించిన రాష్ట్ర కార్యదర్శి రాజేష్‌భట్ తెలిపారు. ఈ సందర్భంలో చంద్రప్ప, మహ్మద్‌ఇర్ఫాన్, సచిన్‌పూజారి, తారాసింగ్, విజయ్, చంద్రప్రకాష్, సతీష్, అనిల్‌కుమార్, శ్రీధర్, వివిధ జిల్లాల నుంచి వచ్చిన అతిథి అధ్యాపకులు పాల్గొన్నారు.

బాల్యం బడుల్లో ముద్దు... కార్మికులుగా వద్దు....

- వన్‌టౌన్ సిఐ కె.రామసుబ్బయ్య

ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినం ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం.

గుంతకల్లు, జూన్ 12 ప్రభాతవార్త

చిన్నారుల బాల్యం బడుల్లో ఉంటే బంగారు భవిష్యత్తుకు మార్గదర్శకంగా ఉంటుందని, వారిని పొలాలలో కూలి పనులకు పురమాయిస్తూ వివిధ పనులలో కార్మికులుగా చేర్చడం తల్లిదండ్రుల భాధ్యత కాదని వన్‌టౌన్ సిఐ కె.రామసుబ్బయ్య పేర్కొన్నారు. ఆయన నేతృత్వంలో ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినంగా సోమవారం వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ నుండి పట్టణ ప్రధాన రహదారి మీదుగా స్థానిక పొట్టిశ్రీరాములు కూడలి వరకు ర్యాలీ చేపట్టారు.

ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినంపై మానవహారం

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులు అన్న విషయాన్ని విస్మరించడం తల్లిదండ్రులకు తగదన్నారు. తమ పిల్లలను ఉత్తమ పౌరులుగా తీర్చాలన్న సంకల్పంతో పసిపిల్లల వారి భవిష్యత్తు పట్ల బాల్యం బడుల్లో ఉండాలని, ఉన్నత విధ్యాభ్యాసంతో ఉత్తమ పౌరులుగా తీర్చాలని, కార్మికులుగా పనులు నిర్వహించడం వద్దు అని హితవు చెప్పారు. ప్రతి ఒక్కరిలో విధ్య పట్ల మక్కువ ఉండాలని, ప్రస్తుత పరిస్థితులలో చదువు ఉంటే వారి వారి భవిష్యత్తును బంగారుమయంగా తీర్చుకునేందుకు అవకాశం ఉంటుందన్న సత్యాన్ని గుర్తించాలన్నారు. తదుపరి కార్యాక్రమంలో భాగంగా పొట్టిశ్రీరాములు కూడలి వద్ద మానవహారంగా ఏర్పడి ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినం యొక్క విశిష్టతపై అవగాహన కల్పిస్తూ చిన్నారుల బాల్యం బడుల్లో ఉండాలని, కార్మికులుగా కాదంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు పోలీసు అధికారులు, సిబ్బందితో పాటు పట్టణంలోని మహిళలు, చిన్నారులు పాల్గొన్నారు.

సంపాదన దోసెడు... బిల్లులు మోపెడు...

అటు కేంద్రం, ఇటు రాష్ట్ర ప్రభుత్వాల పాలనాతీరు హేయం - సిపిఎం పార్టీ

ఇంటింటా సర్వేలో విధ్యుత్ బిల్లుపై యజమాని వద్ద సమీక్షిస్తున్న సిపిఎం పార్టీ శ్రేణులు.

గుంతకల్లు, జూన్ 12 ప్రభాతవార్త

అటు కేంద్ర ప్రభుత్వం, ఇటు రాష్ట్ర ప్రభుత్వం పాలన ప్రస్తుతం ప్రజల పట్ల నంక్షేమంను విస్మరిస్తూ సామాన్య, మధ్యతరగతి కుటుంబాల జీవితాలు పాతాళంలోకి నెట్టివేస్తున్న తీరుందని సిపిఎం పార్టీ శ్రేణులు ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం వారు రాష్ట్ర ప్రభుత్వం పెంచిన విధ్యుత్ చార్జీల పెంచిన తీరుపై పట్టణంలోని తిలక్‌నగర్ ప్రాంతంలో ఇంటింటి సర్వే చేస్తూ ఆయా ఇంటికి అందిన విధ్యుత్ బిల్లులుపై యజమానుల వద్ద సమీక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఇంటా గతంలో రూ.100లు వస్తున్న తీరులో ప్రస్తుతం రూ.150లు చెల్లించాలన్న విధంగా బిల్లులు వస్తున్నట్లు భాధితులు వాపోతున్నారన్నారు. ప్రస్తుతం సామాన్య, మధ్యతరగతి కుటుంబాల సంపాదన దోసెడుగా ఉన్నాయని, విధ్యుత్ చార్జీల బిల్లులు మాత్రం మోపెడుగా వస్తున్న తీరు భాధాకరంగా ఉందన్నారు. అటు కేంద్రం, ఇటు రాష్ట్ర ప్రభుత్వాల పాలకుల పాలనలో ప్రజల జీవితాలు దుర్భరంగా ఉంటూ పాతాళంలోకి నెట్టివేస్తున్న తీరుందన్నారు. ఆయా ప్రభుత్వాల పాలన తీరులో ప్రస్తుత పరిస్థితులలో ఎలా జీవించాలంటూ వేదనలకు గురి కాబడుతున్న సామాన్య, మధ్యతరగతి కుటుంబాల జీవనాలు పట్ల చిత్తశుద్ధి కరువుగా పాలకులకు చీమకుట్టినట్లుగా కూడా లేకపోవడం హేయంగా ఉందన్నారు. ఇలాగే ప్రజల దుర్భర జీవన జీవితాల పట్ల సంక్షేమం

విద్యార్థులకు విద్యాకానుక కిట్లు పంపిణీ

అనంతపురం న్యూటౌన్, జూన్ 12 ప్రభాతవార్త

నగరంలోని శ్రీకృష్ణదేవరాయ మున్సిపల్ ఉన్నత పాఠశాలలో సోమవారం సమగ్రశిక్ష ఆధ్వర్యంలో జగనన్న విద్యాకానుక కిట్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నగర మేయర్ వసీం, డిప్యూటీ మేయర్లు కోగటం విజయభాస్కర్‌రెడ్డి, వాసంతి, డీఈవో, ఏపీసీ ఎం.సాయిరామ్ ముఖ్య అతిథులుగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా మేయర్, డిప్యూటీ మేయర్లు మాట్లాడుతూ...రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ ధీటుగా తీర్చిదిద్దుతున్నారన్నారు. ప్రతి విద్యార్థి కార్పొరేట్‌కు దీటు గా ఎదగాలనే లక్ష్యంతో అనేక విద్యా సంస్కరణలను తీసుకువచ్చా రన్నారు. నూతన విద్యా సంవత్స రంలో పాఠశాలలు తెరిచిన మొదటి రోజే విద్యార్థులకు జగనన్న విద్యాకానుక పేరుతో బ్యాగ్, పుస్తకాలు, యూనిఫాం, షూ, టై, సాక్సులు కిటు రూపంలో అందజేస్తున్నారన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను సద్వినియో గం చేసుకోని బాగా చదువుకో వాలని విద్యార్థులకు సూచించారు. డీఈవో, ఏపీసీ మాట్లాడుతూ...అనంతపురం జిల్లా లోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులందరికీ జగనన్న విద్యాకానులను అందేస్తున్నా మన్నారు. అనేక విద్య పథకా లు, కార్యక్రమాలు కూడా అమలు చేస్తున్నామన్నారు. వీటిని సద్వినియోగం చేసుకోని బాగా చదువుకోవాలని విద్యార్థులను కోరారు. అనంతరం విద్యార్థులకు కేవీకే కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో వెంకటస్వామి, సమగ్రశిక్ష ఇన్‌చార్జ్ అసిస్టెంట్ సిఎంవో గోపాలకృష్ణ, పాఠశాల హెచ్ఎం, టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

జేవీకె కిట్లు పంపిణీ చేస్తున్న ప్రజా ప్రతినిధులు, డీఈవో,ఏపీసీ ఎం.సాయిరామ్

ఆంగ్ల మాధ్యమంపై అధ్యాపకులకు శిక్షణ

అనంతపురం న్యూటౌన్, జూన్ 12 ప్రభాతవార్త

కళాశాల విద్యాశాఖ కమీషనర్ ఆధ్వర్యంలో రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ కళాశాలల్లో ఆంగ్ల మాధ్యమంలో బోధన జరగాలని, విద్యార్థులు, అధ్యాపకులందరూ ఆంగ్ల భాషా ప్రావీణ్యంపై పట్టు సాధించాలని 18 నోడల్ రిసోర్స్ సెంటర్లలో ఆరు రోజుల పాటు అధ్యాపకులకు శిక్షణను ట్రేనర్ ఆఫ్ ట్రేనర్స్ కార్యక్రమానికి నిర్వహిస్తున్నారు. తొలి విడతలో ఆర్ట్స్ కళాశాలలో 87 మంది అధ్యాపకులు శిక్షణ పొందారు. సోమవారం రెండో విడతలో ఆన్‌లైన్‌లో కమీషనర్ ప్రారంభసభను నిర్వహిస్తూ, సాంకేతికతను, ఉద్యోగావకాశాలను అందిపుచ్చుకోవాలంటే ఆంగ్లమాధ్యమ పాత్ర ఎంతో అవసరమని, ఈ శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నామని, కళాశాలల్లో విద్యార్థు లు, అధ్యాపకులు ఆంగ్లంలో మాట్లాడాలని, ఒక నూతన ఒరవడిని సృష్టించాలని, ఇఎఫ్ ఎల్‌యు వారితో అనుసంధానమై మూడు వారాల పాటు శిక్షణ ఇస్తు న్నామని తెలిపారు. తర్వాత ప్రధానాచార్యులు డా.ఎ.సి.ఆర్. దివాకర్‌రెడ్డి మాట్లాడుతూ...ఈ విడతలో 79 మంది అధ్యాపకులకు శనివారం వరకు శిక్షణ ఉంటుందని, ఆన్‌లైన్ రిసోర్స్ పర్సన్‌లతో పాటుగా కళాశాల నుండి ఇఎఫ్ ఎల్‌యులో శిక్షణ పొందివచ్చిన ఐదుగురు అధ్యాపకులు డి.రాజు, డా.రంగనాథ్, జి.మధుసూదన్, డా.ఎం.ఎన్.బృంద, గురుప్రతాప్‌రెడ్డిలు మాస్టర్ ట్రైనీలుగా వ్యవహరిస్తూ, శిక్షణా తరగతుల్లో వివిధ రకాల గ్రూప్ ఆక్టివిటీలను నిర్వహిస్తూ ఆంగ్ల భాషా నైపుణ్యాలను పెంపొందిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమం మొత్తం నోడల్ రిసోర్స్ సెంటర్ కోఆర్డినేటర్ పి.సి. లక్ష్మీకాంత్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతుందని, అందరూ సమయ పాలన, క్రమశిక్షణ పాటిస్తూ తరగతులకు హాజరవ్వాలని తెలిపారు.

కాంట్రాక్టు లెక్చరర్లను రెగ్యులరైజ్ చేయాలి

అనంతపురం న్యూటౌన్, జూన్ 12 ప్రభాతవార్త

పల్నాడు జిల్లా కురసునూరు పర్యటనకు వచ్చిన సిఎం జగన్‌మోహన్‌రెడ్డిని పిడిఎఫ్ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు సారథ్యంలో కాంట్రాక్టు లెక్చరర్ల సంఘం రాష్ట్ర ఛైర్మెన్ కె.సురేష్, పాలిటెక్నిక్ కళాశాల సంఘం చక్రమల్లి నాయక్ కలిసి వినతిపత్రం అందజేశారు. తెలంగాణలో 2014 జూన్ 2 నాటికి పనిచేసుప్తున్న కాంట్రాక్టు ఉద్యోగులందరికీ రెగ్యులరైజ్ చేశారని, ఏపీ లో కూడా అలాంటి విధానాల ద్వారానే అందరికీ సమన్యాయం జరుగుతాయని తెలియజేశారు. అందుకు సిఎం స్పందిస్తూ ఐఏఎస్ అధికారైన ధనుంజయరెడ్డి దృష్టికి తెలియ జేయాలని చెప్పడం జరిగింది. ఐఏఎస్ అధికారికి అన్ని విషయాలు తెలియ జేశామని, ఇందుకు సానుకూలంగా స్పందించారని తెలిపారు.

సిఎంకి అర్జీ ఇస్తున్న ఎమ్మెల్సీ లక్ష్మణరావు

విద్యాభివృద్ధికి ప్రభుత్వం కృషి

పామిడి జూన్ 12 ప్రభాతవార్త

విద్యార్థుల సంక్షేమాని అకాంక్షిస్తూ అనేక పథకాలను అమలు చేస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నారని ఏడిసిసి బ్యాంక్ చైర్మెన్ లిఖిత,మాజీ ఏడిసిసి చైర్మెన్ పామిడి వీరాంజినేయులు పేర్కొన్నారు. స్థానిక 1వ వార్డు పాఠశాలలో విద్యా కమిటీ చైర్మెన్ పసుల నాగరాజు అధ్యక్షతన హెచ్ఎం యశోదమ్మ అధ్వర్యంలో సోమవారం జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న ఏడిసిసి బ్యాంక్ చైర్మెన్ లిఖిత,మాజీ ఏడిసిసి చైర్మెన్ పామిడి వీరాంజి నేయులు నాలుగో విడత ప్రభుత్వం పంపిణీ చేసిన విద్యాకానుక కిట్లను విద్యార్థులకు అందజేశారు. నాడు-నేడు పథకంతో పాఠశాలలకు పూర్వ వైభవాన్ని తీసుకొస్తూనే అమ్మఒడి, విద్యాకానుక ,విద్యావసతి, వంటి పథకాలతో విద్యార్థుల సంక్షేమానికి పాటు పడుతూ వారికి నాణ్యమైన భోజనాన్ని అందించేందుకు మధ్యాహ్న భోజన పథకం మెనూలో మార్పులు తీసుకొచ్చిన ఘనత ముఖ్యమంత్రి జగన్మో హన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. వేసవి సెలవులు ముగిసి పాఠశాలలు ప్రారం భమైన రోజే ముఖ్యమంత్రి జగన్మో హన్‌రెడ్డి ప్రతి విద్యార్థికి ఇంగ్లీషు, తెలుగులో ముద్రించిన పాఠ్యపుస్తకాలు,నోట్ వర్క్స్ పుస్తకాలు యూనిఫామ్స్ రెండు జతలు సాక్సులు,షూస్,డిక్షనరీ అందించటం గర్వించదగ్గ విషయం అన్నారు. ఉపాధ్యయులును ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపా ధ్యయులు రంగనాథం,ప్రసన్న రాణి,వి ద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

విద్యాకానుక కిట్లును అందిస్తున్న లిఖిత,పామిడి వీరాంజినేయులు

జిల్లా పెన్షనర్స్ అసోసియేషన్ కార్యవర్గ సమావేశం

అనంతపురం,జూన్ 12,ప్రభాతవార్త బ్యూరో : స్థానిక ఎన్‌జిఓ హోమ్ సమావేశ మందిరంలో జిల్లా అధ్యక్షులు బి.పెద్దన్నగౌడ్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పెన్షనర్స్‌కు గత 2018 నుండి రావాల్సిన డిఆర్ బకాయిలు,11వ పీఆర్‌సీ బకాయిలు ఇంత వరకు విడుదల చేయకపోవడం చాలా దారుణమని ఆవేధన వ్యక్తం చేశారు. అలాగే గత వారం రాష్ట్ర ప్రభుత్వ మంత్రి వర్గ సమావేశంలో ఉద్యోగ వర్గానికి సంబందించిన కొన్ని సమస్యలపట్ల ప్రభుత్వం కొంత సానుకూల నిర్ణయాలు తీసుకున్న నేపథ్యంలో ఉద్యోగులందరు సంతోషంగా ఉన్నారని, తమ హర్షాతిరేకం వ్యక్తం చేస్తున్నారని ఏపీఎన్‌జిఓ రాష్ట్ర అధ్యక్షు లు బండి శ్రీనివాసరావు వ్యాఖ్యానించడం కడు శోచనీయం, బాధాకరమని ఆవేధన వ్యక్తం చేశారు. సీపీఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయకుండా జీపీఎస్ అనే కొత్త భూతాన్ని పూర్తిగా వ్యతిరేకించడమైంది. ఈ నేపథ్యంలో పెన్షనర్స్ అందరూ సంఘం బలోపేతానికి తమవంతు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు ఖలందర్,రామకృష్ణ, ప్రభాకర్,డేనియల్ ప్రభాకర్, రమేష్,తిప్పన్న,రఘురామ్ దయాలు, నారాయణ, మొహమ్మద్, వరదరాజులు, పుల్లప్ప,జయరాం, చంద్రశేఖర్‌రెడ్డి మరియు అన్ని మండలాల అధ్యక్షులు,కార్యదర్శులు,ఈసీ మెంబర్లు ఇతర సభ్యులు పాల్గొన్నారు.

నేడు అనంతపురం క్రికెట్ లీగ్ 2023 ఫైనల్స్

అనంతపురం,క్లాక్‌టవర్ జూన్ 12,ప్రభాతవార్త: అనంతపురం క్రికెట్ లీగ్ 2023,అనంత రైజింగ్ స్టార్స్ మరియు కోగాటం వారియర్స్ మధ్య ఫైనల్స్ మంగళవారం అనంతపురం స్పోర్ట్స్ అకాడమీలో ముగియబో తున్నాయి. అనంత రైజింగ్ స్టార్స్ మరియు కోగాటం వారి యర్స్ జట్లు ఫైనల్స్‌కు చేరుకున్నాయి. లీగ్ ఫార్మాట్‌లో అనంత రైజింగ్ స్టార్స్ 6 మ్యాచ్‌ల్లో 5గెలచింది. కోగాటం వారియర్స్ 6 మ్యాచ్‌లలో మూడు మ్యాచ్‌లు గెలచింది. మెరుగైన రన్ రేట్‌తో ఫైనల్‌కు అర్హత సాధించింది. ఫైనల్ మ్యాచ్‌కు అనంతపురం మైదానం సిద్ధమైంది. ముగింపు వేడుకలకు ముఖ్య అతిథులుగా పిడి,ఆర్‌డిటి మాంచో ఫెర్రర్,ఏడిసీఏ అధ్యక్షులు పీఎల్ ప్రకాష్‌రెడ్డి,ఆర్‌డిటి స్పోర్ట్స్ డైరెక్టర్ పి.సాయికృష్ణ,ఏడిసిఏ వైస్ ప్రెసిడెంట్ ఎన్.సత్యనారాయణరెడ్డి,ఏడిసిఏ కార్యదర్శి కె.మధు ఆచారిలు పాల్గొంటున్నారు. మ్యాచ్ ఉదయం 9.30 నుండి మధ్యాహ్నం 12.30 వరకు జరుగుతుంది.

ఫైనల్స్‌కు చేరిన జట్లు

పేదలు గుడిసెలు, షెడ్లు కూల్చిన స్థలాల్లోనే నివసించుటకు అవకాశం కల్పించండి

-కలెక్టర్‌కు సిపిఐ(ఎం.ఎల్) న్యూడెమోక్రసీపార్టీ వినతి

అనంతపురం, జూన్ 12 ప్రభాతవార్త

పామిడి గ్రామ పొలం కొండాపురం పోవుదారిలో గుట్ట పొరంబోగు స్థలం సర్వేనంబరు 1లో రెండు సంవత్సరాలుగా నిరుపేదలు దాదాపు 80 కుటుంబాలు పూరిగుడెసలు, షెడ్లు వేసుకుని జీవనం సాగిస్తున్నారని, అయితే వాటిని కూల్చివేశారని వారికి అక్కడే నివసించుటకు అవకాశం కల్పించాలని జిల్లా కలెక్టర్ గౌతిమికి సిపిఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ పార్టీ జిల్లా కమిటి సోమవారం స్పందనలో విజ్ఞప్తి చేసింది. ఈ సందర్భంగా ఆ పార్టీ గుంతకల్లు డివిజన్ కమిటి కార్య దర్శి బి.సురేష్, ఐఎఫ్‌టియు జిల్లా అధ్యక్షుడు ఏసు రతన్నం, అఖిలభారత రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి నాగరాజు తదితరులు మాట్లాడుతూ పూరిగుడిసెలు వేసుకుని జీవనం సాగిస్తున్న వారి పరిసర ప్రాంతంలో రియల్ ఎస్టేట్ వ్యాపారులు పేదల స్థలంపై కన్నేసి రెవెన్యూ అధికారులపై ఒత్తిడి తీసుకొచ్చి ఈ నెల 7న ఉదయాన్నే పోలీసు బందోస్తుతలో వచ్చి గుడిసెలను నేలమట్టం చేశారన్నారు. ఈ విషయంపై ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి, ఆర్డీఓ మధుసూదన్ దృష్టికి తీసుకెళ్లామని, వారు కూడా స్పందించి జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి పేదలు యథాతథంగా వున్నచోటే నివాసం వుండేలా చర్యలు తీసుకుంటామని హామి ఇచ్చారన్నారు. నిరుపేదలను దృష్టిలో వుంచుకుని ఇప్పటి వరకు నివాసాలు వున్నచోటే తిరిగి వుండేలా చర్యలు తీసుకోవాలని వారు కలెక్టర్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి నాగరాజు, సహాయ కార్యదర్శి కృష్ణ, పిడిఎస్‌యూ జిల్లా కార్యదర్శి వీరేంద్ర, పట్టణ కార్యదర్శి వీరనారప్పతో నాయకులు సురేష్; వెంకటేష్; రంగనాయకులు పాల్గొన్నారు.

కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

పీవీకేకే ఇంజనీరింగ్ కళాశాలలో ప్రాంగణ నియామకాలు - 28 మంది ఎంపిక

అనంతపురం, జూన్ 12, ప్రభాతవార్త బ్యూరో స్థానిక అనంతపురం పీవీకేకే ఇంజనీరింగ్ కళాశాలలో నేడు కియా అనుబంధ సంస్థ సీయోన్ ఈ-హెచ్ డబ్యూఎ సమ్మిట్ ఆధ్వర్యంలో ప్రాంగణ నాయామకాలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బండి రమేష్ బాబు మాట్లాడుతూ ఈ ప్రాంగణ నియామకాలను పీవీకేకే ఇంజనీరింగ్ చివరి సంవత్సరం చదువుతున్న విద్యార్థుల కొరకు సీయోన్ ఈ-హెచ్‌డబ్యూఎ సమ్మిట్ సంస్థ ద్వారా నిర్వహించామని,అనేక దేశ విదేశ ప్రఖాత సంస్థలతో ముందస్తు ఒప్పందాలు కుదుర్చుకున్నామని, ఆయా సంస్థలకు కావాల్సిన నైపుప్యాలను సైతం ఆయా సంస్థల ప్రతినిదుల తోనే శిక్షణ ఇప్పిస్తున్నామని దాని వల్ల ప్రాంగణ నియామకాల్లో అగ్రగామిగా నిలుస్తున్నామని తెలిపారు. ప్రాంగణ నియామక అధికారి డాక్టర్ భాను కికణ్ మాట్లాడుతూ ఇంటర్వ్యూ ప్రక్రియలో భాగంగా నిర్వహించిన సాంకేతిక ఇంటర్వ్యూ,హెచ్ ఆర్ ఇంటర్వ్యూ ఆనంతరం 28 మంది పీవీకేకే ఇంజనీరింగ్ విద్యార్థులు ఎంపికయ్యారని,వీరిని గ్రాడుయేట్ ఇంజనీర్ ట్రైనీగా నియ మిస్తారని,వార్షికాదాయం 2 లక్షలు,పీ.ఫ్,రవాణా సౌకర్యం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ డాక్టర్ పల్లె కాషోర్,యా జమాన్య ప్రతినిధి శ్రీకాంత్‌రెడ్డి,సంస్థ ప్రతినిధులు రేహన,సందీప్ పాల్గొన్నారు.

పీవీకేకే కళాశాలలో ఎంపికైన విద్యార్థులు

నగర, పురపాలక సంస్థల్లో పనిచేసే కార్మికులను రెగ్యులరైజ్ చేయాలని కలెక్టర్‌కు సిఐటియు వినతి

అనంతపురం, జూన్ 12 ప్రభాతవార్త

రాష్ట్రంలోని నగరపాలక సంస్థలు, పురపాలక సంస్థలతో పాటు పంచాయతీల్లో పనిచేసే కార్మికులను రెగ్యులరైజ్ చేయాలని సిఐటియు రాష్ట్ర అధ్యక్షుడు నాగభూషణం ఆధ్వర్యంలో సోమ వారం జిల్లా కలెక్టర్ గౌతిమికి స్పందనలో కార్మికనాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయ కులు మాట్లాడుతూ పారిశుద్ధ్య నిర్వహణలో అంత్యంతదారుణంగా మురికిలో పనిచేసి అనారోగ్యం పాలై ప్రాణాలు పోగొట్టుకుంటున్న కార్మిక కుటుంబాల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం రెగ్యులరైజ్ చేయాల్సిన అవసరం ఎంతైనా వుంద న్నారు. కరోనా కష్టకాలంలో ప్రాణాలకు తెగించి విధులు నిర్వర్తించిన విషయం ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు, అధికా రయంత్రాంగం దృష్టిలో గుర్తు ంచుకుని ఆదుకోవాల్సిన అవసరం వుంద న్నారు. అదేవిధంగా ప్రస్తుతం పనిచేసు్తన్న కార్మికులు జిల్లాలో పలు చోట్ల వివిధ సమస్యలతో సతమతమౌతున్నారని వారికి తక్షణం పరిష్కారం చూపేలా చర్యలు తీసుకో వాలని కలెక్టర్‌ను కోరారు. అలాగే తాడిపత్రి మున్సిపాల్టీలో గత మూడేళ్లుగా రెగ్యులర్ కార్మికులకు కొబ్బరినూనె, చెప్పులు, యూనిఫాం, పనిముట్లు సకాలంలో ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తన్నారన్నారు. ఈ సిఐటియు నగర కార్యదర్శి వెంకట నారాయణ, మున్సిపల్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు ఏటిఎం నాగరాజు, ఉపాధ్యక్షులు లక్ష్మీనా రాయణ, నగర అధ్యక్ష, కార్యదర్శులు ఎర్రిస్వామి, తిరుమలేష, ట్రెజరర్ లక్ష్మీనరసమ్మ, కమిటి సభ్యులు నాగేంద్ర, ఆదినారాయణ, బంగ్లారాఘవేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సిఐటియు మున్సిపల్ కార్మికులు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

పేద విద్యార్థులకు ఉన్నత విద్యను అందించడమే వైకాపా ప్రభుత్వ లక్ష్యం - పి.యాలేరు సర్పంచ్ ఆరోగ్యంరెడ్డి

ఆత్మకూరు, జూన్ 12 ప్రభాతవార్త

పేద విద్యార్థులకు ఉన్నత విద్య అందించడమే లక్ష్యంగా వైకాపా ప్రభుత్వం పనిచేస్తోందని పి.యాలేరు గ్రామ సర్పంచ్ ఆరోగ్యంరెడ్డి పేర్కొన్నారు. సోమ వారం పి.యాలేరు ప్రభుత్వ పాఠశాలలో జగనన్న విద్యాకానుక కిట్లను సర్పంచ్ ఆరోగ్యంరెడ్డి విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలవురు మాట్లాడుతూ విద్యార్థుల సంక్షేమానికి అకాంక్షిస్తు అనేక పథకాలును అమలు చేస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నారని,విద్యార్థులకు నాణ్య మైన భోజనాన్ని అందించేందుకు భోజన పథకంలో మార్పులు చేసి అందుస్తున్న ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికే చెందుతుందని కొనియాడారు. నాడు-నేడు పథకంతో పాఠశాలలకు పూర్వవైభవాన్ని తీసుకొచ్చినే అమ్మ ఒడి, విద్యాకానుక,విద్యావసతి,వంటి పథకాలతో విద్యార్థుల సంక్షేమానికి పాటు పడుతూ విద్యాభివృద్ధికి ప్రభుత్వం తోడ్పతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జయన్న,వైకాపా నాయకుడు అతికిరెడ్డి ,ఉపాధ్యయుడు అంతోనిరెడ్డి,విద్యార్థులు,విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు విద్యాకానుక కిట్లు పంపిణీ చేస్తున్న సర్పంచ్,నాయకులు

విద్యుత్ పేరుతో నిలువు దోపిడి సేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

- ఫవర్ ఆఫీసు వద్ద సిపిఎం ధర్న

అనంతపురం,క్లాక్‌టవర్ జూన్ 12,ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం ఒకేసారి సర్దుబాటు చార్జీల పేరుతో వేల కోట్ల భారాన్ని ప్రజలపై వేసిందని సిపిఎం జిల్లా రార్యదర్శి వి.రాంభూపాల్ విమర్శించారు. సిపిఎం నగర ఒకటవ కమిటీ ఆధ్వర్యంలో ఫవర్ ఆఫీసు వద్ద జరిగిన ధర్నలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కుమ్మక్కయి ప్రజలకు షాక్ ఇస్తున్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గత సంవత్సరం కరెంటు చార్జీలు పెంచి 1400 కోట్ల రూపాయల భారం ప్రజలపై మోపింది. స్లాబులు మార్చేశారు. గత పదేళ్ళ నుంచి వాడుకున్న కరెంటుకు బిల్లులు కట్టినా మళ్లి సర్దుబాటు చార్జీల పేరుతో జనం నెత్తిన తాజాగా 6 వేల కోట్ల రూపాయల భారం వేశారన్నారు. నాలుగేళ్లలో 25 వేల కోట్లు రూపాయలు ప్రజల నెత్తిన మోపారు. ఈ నెల బిల్లులో 2014 సంవత్సరంలో వాడుకున్న కరెంటుకు మళ్ళీ యూనిట్ 20పైసలు,2021 మే నెలలో వాడిన విద్యుత్ యూనిట్‌కు మరో 20పైసలు,2023 ఏప్రిల్ నెలలో వాడిన కరెంటుకు యూనిట్‌కు 40పైసలు కలిపి మొత్తం యూనిట్‌కు 80పైసలు చోప్పున జనం నెత్తిన వేశారని వివరించారు. మోడి ప్రభుత్వం ఆదేశాలకు లోంగిపోయిన జగన్ ప్రభుత్వం ఇక ప్రతి నెల వంటగ్యాస్ లాగానే కరెంటు చార్జీలు కూడా పెంచడా నికి ఆదేశాలు ఇచ్చేశారు. కరెంటు బిల్లులే కాకుండా ఫిక్స్ చార్జీలు,కష్టమర్ చార్జీలు,సర్ చార్జీలు,విద్యుత్ సుంకం,సర్దుబాటు చార్జీలు ఇలా రకరకాల పేర్లు పేట్టి జనాన్ని పీల్చిపిప్పి చేస్తున్నారు. అసలు చార్జీల కంటే కొసరు చార్జీలు ఎక్కువ అవుతున్నాయి. విద్యుత్ రంగాన్ని ఆదాని తదితర బడా కార్పోరేట్ కంపేనీలకు కట్టబెడుతున్నారు. మన రాష్ట్రంలో 30 సంవత్సరాల పాటు వ్వవసాయానికి అందించే విద్యుత్ మొత్తం తయారు చేసే ఒప్పందం ఆదానీ చేసుకున్నారు. ఇప్పుడు తాజాగా స్మార్ట్ మీటర్లు తయారు చేసే కంపేనీ ఆదానీ ప్రారంభించారు. ఇలా విద్యుత్ రంగం మొత్తాన్ని ఆదానీ,కార్పోరేట్ల గుప్పేట్లోకి వెళ్ళిపోతుంది. వారి లాభాల కోసం ప్రజలపై భారాలు వేస్తున్నారని విమర్శించారు. రాజకీయ అవినీతి పరులు,కార్పోరేట్ల,పాలకులు కుమ్మక్కయి యూనిట్ రెండు, మూడు రూపాయలకు కొనాల్సిన విద్యుత్‌ను బహి రంగా మార్కెట్లో 10 నుండి 20 రూపాయలకు కొంటున్నరు. ఇందు లోను భారీ ఎత్తున అవినీతి చోటు చేసు ఉంటున్నది, 200 యూ నుట్లు లోపు వాడే వారందరికి ఉచిత విద్యు త్ ఇస్తానని మాట చేప్పి జగన్ మోసం చేశారు. ఎస్సీ,ఎస్టీలకు ఉచిత విద్యుత్‌ను క్రమంగా నీరుగారుస్తున్నారు. చిరు వ్వాపారులకు విపరీతంగా రేట్లు పెంచారు. మున్సిపాలిటిలు వాడే కరెంట్ బిల్లులు పరోక్షంగా జనం నెత్తినే పడతాయి. వ్వాపార సంస్థలు,పరి శ్రమలపై భారం పేరిగి అవి అంతిమంగా ప్రజలపైనే పడుతుంది. స్మార్ట్ మీటర్లు పేట్టబోతున్నారు. దానికి ఖర్చు ప్రతి కనెక్షన్‌పై సుమారు 13000 వరకు ఉంటుంది. ఆదానీ కంపెనీకి కాంట్రాక్ట్ ఇస్తున్నారు. ఈ మొత్తం జనమే చెల్లి ంచాలి. నెలకు 120 నుండి 150 రూపాయలు వరకు,పది సంవత్స రాలు పాటు వసూలు చేయడానికి ప్రభుత్వం కుట్ర పన్నుతోం దన్నారు .గతంలో తెలుగుదేశం ప్రభుత్వం ప్రపంచ బ్యాంక్ ఆదేశాలకు లొంగి విద్యుత్ రంగాన్ని మూడు ముక్కలు చేసి సంస్కరణ పేరుతో చార్జీలు పెంచితే జనం తిరగబడ్డారు. కమ్యూనిస్టులు ప్రాణ త్యాగాలు చేసి పోరాడారు. పురు గుతున్న విద్యుత్ చార్జీలకు వ్యతిరేకంగా మరో ఉద్యమానికి సిద్ధం కావా లన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నగర కార్యదర్శి వి.రామిరెడ్డి,జిల్లా రమిటీ సభ్యులు ఎస్.ముష్కిన్, వెంకటనా రాయణ, నగర నాయకులు వలి ,ప్రకాష్, మసూద్, శ్రీనివాసులు ,ప్రసాద్, రాజు,లక్ష్మి నారాయణ, గఫూర్, మహమ్మద్, శివ,ఇస్మాయిల్,బీబి తదితరులు పాల్గొన్నారు.

ఫవర్ ఆఫీసు వద్ద ధర్న చేస్తున్న సిపిఎం నాయకులు

అప్పర్ భద్రా ప్రాజెక్టును పార్లమెంటులో వ్యతిరేకించండి

- ఎంపి తలారి రంగయ్యకు సీపీఐ మెమొరాండం

అనంతపురం,జూన్ 12,ప్రభాతవార్త బ్యూరో కర్ణాకలో అక్రమంగా నిర్మిస్తున్న అప్పర్ భద్రా లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుకు వ్యతిరేకంగా పార్లమెంట్‌లో మాట్లాడాతని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు జగదీష్ ఎంపి తలారా రంగయ్యను కోరారు. ఈ మేరకు సోమవారం సీపీఐ నాయకులతో కలసి ఎంపి నివాసానికి వెళ్లి ఆయనకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జగదీష్ మాట్లాడుతూ కర్ణాటకలో నిర్మిస్తున్న అప్పర్ భద్రా ప్రాజెక్టుకు బచావత్ ట్రిబినల్‌లో నీటి కేటాయింపులు లేవని బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ ఇప్పటి వరకు అమలు కాలేదన్నారు. ఈ వ్వవహారంపై గతంలో ఎపి ప్రభుత్వం సుప్రీం కోర్టుకు వెళ్లిందని గుర్తు చేశారు. ఇంత జరుగుతున్నా కేంద్ర ప్రభుత్వం తన స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం అర్హత లేకపోయినా అప్పర్ భద్రాను జాతీచ ప్రాజెక్టుగా గుర్తించి అన్యాయంగా 5 వేల 3వంల కోట్లు విడుదల చూసిందని బిజేపి ప్రభుత్వం పై అసహనం వ్యక్తం చేశారు. అప్పర్ భద్రా ప్రాజెక్ట్ నిర్మాణం జరిగితే భద్రా ప్రాజెక్టుకు నీరు వస్తుందన్నారు. అయితే ఎగువ ప్రాంతంలోని వారు నీరు వాడుకుంటే తుంగ భద్ర జలాశయంలోకి చుక్క నీరు చేరకుండా పోతుందని ఏకరువు పెట్టారు. లితంగ బళ్లారి,అనంతపురం,కర్నూల్,కడప జిల్లాల ఆయకట్లుకు నీరు పూర్తిగా అందకుండా పోతుందని అన్నారు. ఇలాంటి సరిస్థీతులు దాపురిస్తున్నా రాష్ట్ర ము ఖ్య మంత్రి వైస్ జగన్ సహా ఎంపిలు, ఎమ్మెల్యేలు సైతం చట్టసభల్లో వ్వతి రేకించన పాపాన పోలేదని ఘాటుగా వ్యాఖ్యాని ంచారు. అప్పర్ భద్రా నిర్మాణంతో రాయల సీమ ప్రాంతానికి సాగు,త్రాగు నీరు సైతం పూర్తిగా కరువౌతుందని విచారం వ్యక్తం చేశారు. సుప్రిం కోర్టులో ఎంపి అవినాష్ రెడ్డిపై నడుస్తున్న కేసుపై ఉన్న శ్రద్ధ అప్పర్ భద్రాను వ్యతిరేకించడం పైలేదన్నారు. ప్రభుత్వం అర్జెంట్ లీవ్ పిటిఫన్ వేసి అప్పర్ భద్రా ప్రాజెక్టు నిర్మాణాన్ని ఆపాలన్నారు. ఈ కార్యక్రమంలో పీసీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీరాములు ,రమణ,నగర సహాయ కార్యదర్శి అల్లిపీర,కార్యవర్గ సభ్యుడు గాదిలింగ పాల్గొన్నారు.

ఎంపి రంగయ్యకు వినతి పత్రం ఇస్తున్న సీపీఐ నాయకులు

పేద విద్యార్థులకు ఉన్నత విద్యను అందించడమే సిఎం లక్ష్యం

పాపంపేట ఎంపిటిసి సందీప్ యాదవ్,కార్యదర్శి బాలచంద్రరెడ్డి

అనంతపురం రూరల్, జూన్ 12 ప్రభాతవార్త:

రాష్ట్రంలోని పేద విద్యార్థులకు ఉన్నత విద్యను అందించడమే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ

యేసు ప్రభువు ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

- పాస్టర్స్ సంక్షేమానికి సిఎం జగన్ కృషి ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి.

- ముఖ్య ప్రసంగీకులు రెవ.జి.మాథ్యూస్,రెడ్డివారి నెహేమ్యా నాగరాజు.

అనంతపురం రూరల్, జూన్ 12 ప్రభాతవార్త:

యేసు ప్రభువు ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని పాస్టర్స్ సంక్షేమానికి సిఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఎంతో కృషి చేయడం జరుగుతుందని రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి తెలిపారు. దైవ సేవకులు మోషే దర్శనము కలిగి దేవుని పిలుపును అందుకోవాలి,ముఖ్య ప్రసంగీకులు రెవ.జి. మాథ్యూస్, పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు రెడ్డివారి నెహేమ్యా నాగరాజు తెలిపారు.అనంతపురం జిల్లా పాస్టర్స్ వెల్ఫేర్ అసోసి యేషన్ 3వ వార్షికోత్సవ సర్వసభ్య సమావేశం సోమవారం రాచా నపల్లి పంచాయితీలోని యేసు కృపా మందిరంలో అసోసియేషన్ అధ్యక్షులు రెవ.ెండ్డివారి నెహేమ్యా నాగరాజు అధ్యక్షత పాస్టర్ వి.మనష్షే ప్రార్థనతో కార్యక్ర మం నిర్వహించిగా దైవజనులు పాటలు పాడి దేవుని స్తుతిం చారు. స్థానిక కాపరి పాస్టర్ నవీన్, పాస్టర్ లీనా డేబోరా ఆరాధన చేశారు. ముఖ్య ప్రసం గీకులు రెవ.జి.మాథ్యూస్ వాక్య పరిచయం గావించారు.ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథులుగా రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి,ఏపి క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్ డా.బొల్లవరపు జాన్ వెస్లీ,ఏపి అడ్మినిస్ట్రేటీవ్ ఆఫిసర్ బైబిల్ మిషన్ బండెల రాజు,గాడ్స్ గ్రేస్ మినిస్ట్రీస్ బెంగళూరు రెవ. బెంజిమెన్, రెవ.ఆకుమర్తి డానియల్ హజరై య్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మోషే దర్శనము కలిగి దేవుని పిలుపును అందుకొని చరిచ ర్యలు జరగడంతో ఆయన పరిచర్యలో అనేక అద్భుతాలు సూచక క్రియలు జరిగి దేవుని మీద ఆధారపడి దేవుడిచ్చిన తలాంతులను వ్యాపారము చేయక దేవుని నామ మహి మార్థం దేవుని పిల్లల కొరకు ఉపయోగిం చాలన్నారు. అనంతరం పాస్టరర్స్ ముఖ్య అతిథులను సన్మాంచారు .పాస్టర్ శ్యాం సుందర్ కుమారై పదవ తరగతిలో 593 మార్కులు సాధించిన సంర్భంగా విద్యార్థికి అసోసియేషన్ తరుపున రూ.10 వేలు బహుమానంగా అందజేశారు.అలాగే లివర్ సమస్యతో బాధపడుతున్న పాస్టర్ పెష్పరాజుకు రూ.3వేలు ఆర్థిక సహాయంను అందజేశారు. అనంతరం దైవసేవకులకు బహుమతులు అందజే శారు.ఈ కార్యక్రమంలో బిసి నాయకుడు ధనుంజయ యాదవ్,రాచానపల్లి సర్పంచ్ అంజినేయులు యాదవ్, ఉపాధ్యక్షులు మార్క్, కార్యదర్శి ఆనంద్, జాయింట్ కార్యదర్శి మనష్షే, సభ్యులు శాంతవర్ధన్, ఎం. రైఫస్,జీవన్‌బాబు,సయ్యద్‌వలి, జీవప్రకాస్,చెల్లా కిషోర్ చౌదరి,వాసు అనిల్ కాంత్,బాబు,ఆనంద్, అధిక సంఖ్యలో దైవసేవకులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

నేను సింగేపల్లి రైతులకు నీళ్లుచ్చా కాపూ నీవు కన్నీళ్లు పెట్టిస్తున్నావు

- కాలవ సెల్ఫీ ఛాలెంజ్

రాయదుర్గం,జూన్ 12 ప్రభాతవార్త: బడుగు రైతుల బాగుకోసం తాము నిర్మించిన ఎత్తిపోతల పథకం ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి నిర్లక్ష్యం వల్ల నేడు నిరుపయోగంగా మారిందని మాజీ మంత్రి టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు ధ్వజమెత్తారు.తన 50 వారాల సెల్ఫీ ఛాలెంజ్‌లో ,అనంత రైజింగ్ స్టార్స్ మరియు కోగాటం వారియర్స్‌భాగంగా టీడీపీ హయాంలో బోమ్మనహాల్ మండలం సింగేపల్లి సమీపంలో నిర్మించిన ఎత్తిపోతుల పథకం దుస్థితిపై సోమవారం ఆయన 9వ సెల్ఫీ వీడియోను విడుదల చేశారు.అత్యంత వెనుకబడ్డ సింగేపల్లిలో బీసీలు,దళితుల భూములకు సాగునీరివ్వడం కోసం 2017లో రూ.ఆరు కోట్ల వ్యయంతో ఎత్తిపోతల పథకాన్ని నిర్మించామన్నారు.వేదవతి హగరి నదిలో సుమారు 14ఫిల్టర్ బావులను ఏర్పాటు చేసి 600 ఎకరాలకు సాగునీటి సౌకర్యం సమకూర్చ మన్నారు.ఫలితంగా బీసీలతో పాటు దళిత రైతుల భూములు పచ్చని పొలాలతో కళకళలాడుతుం డేవన్నారు. తమకున్న కొద్దిపాటి భూమిలో ప్రతి ఏటా పంటలు పండించుకుని అక్కడి రైతులు హాయిగా బతికేవారన్నారు.గత ఏడాది కురిసిన భారీ వర్షాలతో వేదావతి ఉధృతంగా ప్రవహించిందన్నారు. ప్రవాహంలో అప్పట్లో విద్యుత్ స్తంభాలు నేలకొరగ డం తో పాటు పైపులైన్లు దెబ్బతిన్నాయన్నారు. విపత్తు సంభవించి పది నెలలు కావస్తున్నా నేటికి ఎత్తిపోతల పథకానికి మరమ్మతులు చేయలేదని కాలవ ఆవేదన వ్యక్తం చేశారు.అక్కడ నేటికి కూలిన కరెంట్ స్తంభా లు, తెలిపడిన వైర్లు,పగిలిన పైపులు ఎమ్మెల్యే కాపు రామ చంద్రారెడ్డి అసమర్థతకు ఆనవాళ్లుగా దర్శనమిస్తున్నాయన్నారు. అధికారులు,ప్రజా ప్రతి నిధుల నిర్లక్ష్యంతో ఫిల్టర్ బా వులు నిరుపయోగంగా మారా య న్నారు. టీడీపీ హయాంలో రూ 6వేల కోట్లతో రైతుల కోసం నిర్మించిన లిఫ్ట్ ఇరిగేషన్ పథకానికి ఎందుకు మరమ్మత్తులు యేయల్పే ఓతున్నారని కాపును నిలదీశారు. దద్దమ్మలాంటి ఎమ్మెల్యే కాపు నకు రైతుల బాధలు పట్టడం లేదన్నారు.తన ్మఈషన్ల కోసం గెలిచిన ఆరు నెలలకే హోష్ట్లు రైతుల పైపులను పగులగొట్టించిన నీచచరిత్ర కాపు రాయచంద్రారెడ్డిదన్నారు.ెైతుల బాగోగోల గురించి స్వతహాగా ఎప్పుడైనా ఒక మంచి కార్యక్రమం చేశావా అని నిలదీశారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే కాపు స్పందించి సింగేపల్లి ఎత్తిపోతల పథకాన్ని పునరుద్ధరించాలని కాలవ శ్రీనివాసులు డిమాండ్ చేశారు.రైతుల బాగోగోల గురించి జిల్లా కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరారు.

సెల్ఫీ వీడియే తీస్తున్న దృశ్యం

జగనన్న విద్యాకానుక విద్యార్థులకు వరం

ఎమ్మెల్యే మాలగుండ్ల శంకరనారాయణ

పెనుకొండ,

జూన్12 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న జగనన్న విద్యా కానుక విద్యార్థులకు వరం లాంటిదని ఎమ్మెల్యే మాలగుండ్ల శంకర నారాయణ పేర్కొన్నారు. పట్టణంలో జిల్లా పరిషత్ బాలికల జూనియన్ కళాశాల్లో సోమవారం జగనన్న విద్యాకానుక కార్యాక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. విద్యార్థులకు జగనన్న విద్యాకానుక కిట్లను అంద జేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కార్పొరేట్ విద్యా సంస్థలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలు మార్చి నాణ్యమైన విద్యను అందిస్తున్నామన్నారు. ప్రయి వేటు పాఠశాల్లో చదివే విద్యార్థులకు సమానంగా ప్రభుత్వ పాఠశా లల విద్యార్థులకు అన్ని సదుపాయాలను ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అనే కార్యక్రమాలు చేపట్టారన్నారు. అందులోభాగంగా అమ్మఒడి జగనన్న విద్యాకానుక, జగనన్న గోరుముద్ద,నాడునేడు వంటి పథకాలతో సంక్షేమానికి పెద్ద పీటవేస్తున్నారన్నారు. ఈకార్యక్రమంలో ఎంపి డిఓ శివశంకరప్ప, ఎంఈఓ గంగప్ప, నగరపంచాయతీ చైర్మన్ ఉమార్ ఫరూక్, వైస్‌చైర్మన్ సునీల్ కుమార్,పట్టణ పార్టీ కన్వీనర్ బోయనరసింహులు, కౌన్సిలర్లు తయూబ్, రామాంజినేయులు,క్రిష్టప్ప విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

విద్యాకానుకకిట్లు అందిస్తున్న ఎమ్మెల్యే

బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు కృషి చేద్దాం : సబ్‌కలెక్టర్ కార్తిక్

పెనుకొండ,

జూన్12 ప్రభాతవార్త

బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు కృషి చేద్దాం అని పెనుకొండ సబ్ కలెక్టర్ కార్తిక్ పేర్కొన్నారు. సోమవారం ప్రపంచ బాలకార్మిక వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని కార్మిక శాఖ, మహిళా శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ర్యాలీ ఏర్పాటు చేశారు. ఈర్యాలీ సబ్ కలెక్టర్ కార్యాలయం నుంచి అంబేధ్కర్ సర్కిల్, దర్గా సర్కిల్ శ్రీకృష్ణదేవరాయ కూడలి తెలుగు తల్లి సర్కిల్ వరకూ సాగింది. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ ఏరంగాల్లో బాలకార్మికులు పని చేస్తున్నా గుర్తించి వారి వికాశానికి పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్మిక శాఖ అధికారి సత్యనారాయణ, సిడిపిఓ శాంతలక్ష్మి, అంగన్‌వాడీ కార్యకర్తలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ర్యాలీని ప్రారంభిస్తున్న సబ్‌కలెక్టర్ కార్తీక్

ప్రతి గడపకు సంక్షేమ పథకాలు

- ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్ధారెడ్డి

కదిరి టౌన్, జూన్ 12, ప్రభాతవార్త : వైకాపా ప్రభుత్వం ప్రతి గడపకూ సంక్షేమ పథకాలు అందచేస్తున్నదని ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్ధారెడ్డి తెలిపారు. సోమవారం పట్టణం లోని రాజీవ్‌గాంధీ నగర్, అమీన్‌నగర్‌లలో గడపగడపకు మనప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని ప్రజా సమ స్యలు అడిగి అనంతరం ప్రభు త్వం ముంద్రి ంచిన సంక్షేమ కర పత్రికలను అందచేశారు. వార్డుల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆయన ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గడపగడపకు మనప్రభుత్వ మహత్తర కార్యక్రమాన్ని నిర్వహించారని అందులో భాగంగా ప్రతి గడపను సందర్శించి ప్రభుత్వం అందచేస్తున్న సంక్షేమ పథకాల గురించి ఆరా తీస్తూ వారి సమస్యలను అడిగి తెలుసుకుని పరిష్కరించే విధంగా చొరవ తీసుకుంటున్నామన్నారు. అంతకు ముందు ఎమ్మెల్యే వార్డుల పరిధిలోకి రాగానే ప్రజా ప్రతినిధులు, వైకాపా నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ కార్య క్రమంలో మున్సిపల్ ఛైర్ పర్సన్ పరికి నజిమున్నిసాసాదిక్, కౌన్సిలర్‌లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ కరపత్రికను అందచేస్తున్న ఎమ్మెల్యే

కల్లూరు సచివాలయం ప్రారంభోత్సవంలో ప్రోటోకాల్ రగడ

కల్లూరు సచివాలయాన్ని ప్రారంభి స్తున్న జెడ్‌పిచైర్‌పర్సన్, ఎంఎల్‌సి

లేపాక్షి, జూన్ 12 ప్రభాతవార్త

లేపాక్షి మండలంలోని కల్లూ రు గ్రామంలో సోమవారం నూతన సచివాలయం భవనం ను ఎంఎల్‌సి షేక్‌మహమ్మద్ ఇక్బాల్, జిల్లా పరిషత్‌చైర్ పర్సన్ బోయ గిరిజమ్మలు ప్రారంభించారు. ఇందులో భాగ ంగా శిలాఫలకంలో వైస్‌ఎంపిపి అంజనరెడ్డి పేరు లేదని శిలాఫ లానికి అడ్డంగా వుండి ప్రారంభించకూడదని పేరు వేసిన తరువాతనే ప్రార ంభం చేయాలని ఎంఎల్‌సితో అంజనరెడ్డి వాగ్వివాదం చేశారు. అధికారులు పేరురు చేర్చుతారని చెప్పడంతో సమస్య సద్దుమనిగింది. అదేవిధంగా పంచాయతీ పరిధిలోని భైరపురం గ్రామానికి రోడ్డు వేయలేదని ప్రారంభం మాత్రమే చేస్తారు కానీ పనులు చేయడంలేదని గ్రామస్తులు అన్నారు. ఎం ఎల్‌సి స్థానిక అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారం చేస్తామని హామి ఇవ్వడంతో గ్రామస్తులు నిరసన విరమించుకున్నారు. ఈ కార్యక్ర మంలో సర్పంచు వసుంధర, వైస్ ఎంపిపి నీలావతి, జెడ్‌పిటిసి శ్రీనివా సరెడ్డి, నాయకులు కొండూరు వేణుగోపాల్‌రెడ్డి, పార్టీ కన్వీనర్ నారాయ ణస్వామి, సర్పంచు ఆదినారాయణ, తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్ధారెడ్డి

ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం అందచేస్తున్న వైకాపా నాయకులు

కదిరి టౌన్, జూన్ 12, ప్రభాతవార్త : నియోజకవర్గాన్ని ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్ధారెడ్డి అభివృద్ధి పథంలో నడిపిస్తు న్నారని వైఎస్సార్ పార్టీ నాయకులు తెలిపారు. కదిరి ఎమ్మె ల్యేగా డాక్టర్ పివి సిద్ధారెడ్డి ప్ర మాణ స్వీకారం చేసి నాలుగు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సోమవారం పట్టణంలోని ఎమ్మెల్యే కార్యాల యంలో వైఎస్సార్ పార్టీ నాయకులు కేక్ కట్ చేసి సంబరాలు జరుపు కు న్నారు. అనంతరం ఎమ్మెల్యేకు పుష్పగుచ్చాలు అందచేసి శుభాకాంక్షలు తెలి యచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన తరువాత కదిరి శాసనసభ్యులు డాక్టర్ పివి సిద్ధారెడ్డి నియోజకవర్గాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తున్నారని తెలిపారు. మున్సి పాలిటీతో పాటు మండలాల్లో గతంలో ఏనాడు లేని విధంగా అభివృద్ధి కార్య క్రమాలు చేపట్టారన్నారు. ప్రజా సమస్యలు తెలుసుకుని ఎప్పటికప్పుడు పరి ష్కారమయ్యే విధంగా ప్రత్యేకమైన చొరవ తీసుకుంటున్నారని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కార్పోరేట్‌కు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు

- ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్ధారెడ్డి

కదిరి, జూన్ 12, ప్రభాతవార్త : కార్పోరేట్‌కు దీటుగా ప్రభుత్వ పాఠశాలల రూపు రేఖలు మారుస్తున్నామని ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్ధారెడ్డి పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోని వేమన ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో జగనన్న విద్యాకానుకలను విద్యార్థులకు ఎమ్మెల్యే సిద్దారెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి పేద విద్యార్థి ఉన్నత చదువులు చదువుకోవాలన్న సంకల్పంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాడునేడు పథకం ద్వారా అధునాతనమైన వసతులతో కూడిన కార్పోరేట్ విద్యను అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు జగనన్న కిట్‌లను అందచేస్తున్న ఎమ్మెల్యే

రాష్ట్రా అభివృద్ధి ముఖ్యమంత్రి జగన్ లక్ష్యం - ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి

అమరాపురం,జూన్ 12,ప్రభాతవార్త: రాష్ట్ర అభివృద్ధే ముఖ్య మంత్రి జగన్మోహన్‌రెడ్డి లక్ష్యం అని మడకశిర ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి పేర్కొన్నారు. మండల పరిధిలోని నిద్రగట్ట గ్రామ నందు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం సోమవారం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామితో పాలు రాష్ట్ర వక్కలిగ కార్పోకే షన్ చైర్మన్ డాక్టర్ నళిణి,జడ్పిటిసి స్వారక్క నరసింహమూర్తి,ఎంపీపీ ఈరన్న,ఎంపిడిఓ మునిస్వామి, ఎంఈఓ సత్యనారాయణలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా గ్రామంలోని ప్రతి వాడ వాడను పర్యటించి ప్రదాన సమస్యలను అడిగి తెలుసు కున్నారు.అదేవిధంగా ప్రతి ఇంటికి వేళ్లి ప్రభుత్వం అందిచే సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని తెలుసుకోవడంతో పాటు ప్రభుత్వం విడుదల చూసిన కరపత్రాలను విడుదల చేశారు.గ్రామల అభివృద్ధే లక్ష్యంగా గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని చేపట్టినట్లు అయన తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామిలను 90 శతం పూర్తి చేసినట్లు సత్వరమే నియోజక వర్గంలోని అన్ని చేరువులకు హాద్రినివ ద్వారా సాగు నీరు అందిస్తా మన్నారు. అదేవిదంగా పఠశాల విద్యార్థులు జగనన్న విద్యా కానుక కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు.విద్యా అభివృద్ధికి జగన్‌మోహన్‌రెడ్డి మొదటి ప్రాదాన్యత ఆస్తున్నట్లు ఆయన తెలిపారు .విద్యార్థులు భాగ చదివి మంచి విద్యావేత్తలు కావాలని పిలుపునిచ్చారు. అంగన్ వాడి కేంద్రం నందు పౌష్టిక ఆహార పంపిణి కార్యక్రమం నిర్వ హిం చారు.ఈ కార్యక్రమం నందు ఎంసిటిసిలు మంజునాథ్, నరసిం హమూర్తి, నాయకులు శివలింగప్ప,ఆమరీష్ బాబు,తిప్పేస్వామి,డిలర్ శివకుమార్, ఆలయ కమిటీ చైర్మన్ మంజునాథ్,కెంచప్ప,త్రిలోక్‌నాథ్, తిప్పేస్వామి, వక్కలిగ కార్పోరేషన్ డైరెక్టర్ రాజేశ్వరి శంకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గడప గడపకు మన ప్రభుత్వం దృశ్యం

జగనన్న విద్యా కానుక పంపిణి దృశ్యం

లేపాక్షిలో జగనన్న విద్యాకానుక కిట్ల పంపిణీ

లేపాక్షి, జూన్ 12 ప్రభాతవార్త

మండల కేంద్రమైన లేపాక్షిలోని ఓరియంటల్ ఉన్నత పాఠశాలలో ఎంఇఒ నాగరాజు ఆధ్వర్యంలో జగనన్న విద్యాకానుక కిట్ల పంపిణీ కార్య క్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అనంతపురం జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, ఎంఎల్‌సి మహమ్మద్‌ఇక్బాల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో బోయ గిరిజమ్మ మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన తరువాత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో వైద్య, విద్య రంగాలకు పెద్దపీట వేయడం జరిగిందన్నారు. పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు అన్ని రకాల విద్యాసామాగ్రిని పాఠశాల ప్రారంభంలోనే పంపిణీ చేయడం హర్షనీయమన్నారు. ప్రభుత్వ, ఎయిడెడ్ విద్యార్థులకు విద్యాకానుక కిట్లలో మెరుగైన మార్పులు తేవడం జరిగిందన్నారు. ప్రతి విద్యార్థికి మూడు జతల యూనిఫామ్, స్కూల్ బ్యాగ్, షూస్, సాక్సులు అందిస్తున్నామన్నారు. నోటుపుస్తకాలు, వర్క్ పుస్తకాలు, పాఠ్యపుస్తకాలు, డిక్షనరీలతో పాటు బ్యాగు సైజులు పెంచా మన్నారు. యూనిఫామ్ డిజైన్‌లో మార్పులు చేశామన్నారు. అన్నింటికి మించి ప్రాథమిక పాఠశాలల నుండి ఉన్నత పాఠశాలల వరకు భవనాలను ఆధునీకరణ చేసి కార్పోరేట్‌స్థాయిలో పాఠశాలలను అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. ఎంఎల్‌సి మహమ్మద్‌ఇక్బాల్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్య మంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విద్యారంగంలో సమూలైన మార్పులను తీసుకరావడం జరిగింద న్నారు. కార్పోరేట్ స్థాయి విద్యను ప్రభుత్వ పాఠశా లల్లో అందించడం జరుగు తోందన్నారు. ప్రతి పాఠ శాల ను అన్ని విధాలుగా అభివృద్ధి పర్చడం జరిగింద న్నారు. ఏ పాఠశాలలో లేని విధంగా వేలాది కోట్ల రూపాయలు వెచ్చించి పాఠశాలలను ఆధు నీకరించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు జగనన్న విద్యా కానుక కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్య క్రమంలో వైకాపా మండల కన్వీనర్ నారాయణస్వామి, జెడ్‌పిటిసి శ్రీనివాసరెడ్డి, సర్పంచు ఆదినారాయణ, తహశీల్దార్ కాటం బాబు, ఎంపిడిఓ నరసింహనాయుడు, తదితరులు పాల్గొన్నారు.

విద్యాకానుక కిట్లను అందచేస్తున్న దృశ్యం

టీడిపి గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

- ట్రయల్ మేనిఫేస్టోతో జగన్ వెన్నులో వణుకు

- బూత్ ఇన్‌చార్జ్, క్లస్టర్ ఇన్‌చార్జ్‌ల సమావేశంలో మాజీ మంత్రి పల్లె

ఓబుళదేవరచెరువు, జూన్ 12, ప్రభాతవార్త : వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని పుట్టపర్తి నియోజకవర్గ ఇన్‌చార్జ్, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి బూత్ ఇన్‌చార్జ్, క్లస్టర్ ఇన్‌చార్జ్‌లకు దిశా నిర్దేశం చేశారు. మండల కేంద్రంలోని ఐటిఐలో సోమవారం మండల పార్టీ నాయకులు, బూత్, క్లస్టర్ ఇన్‌చార్జ్‌లతో సమావేశం మండల పార్టీ కన్వీనర్ జయచంద్ర ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి నియోజక వర్గ టిడిపి పరిశీలకులు బచ్చల పుల్లయ్యలు హాజరయ్యారు. ఈ సందర్భంగా పల్లె రఘునాథరెడ్డి మాట్లాడుతూ వచ్చే ఎన్నికలు రాష్ట్ర భవిష్యత్తును నిర్దేశం చేసే ఎన్నికలు అన్నారు. ఒక్క అవకాశం పేరుతో అధికారంలోకి వచ్చిన జగన్ తన పిచ్చి తుగ్లక్ పాలనతో ఏపిని అంధకారం లోకి నెట్టాడ న్నారు. సైకో పాలనలో జరుగుతున్న అఘాయిత్యాలు, అరాచ కాలు, దౌర్జ న్యాలను ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలకు వివరించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. భవిష్యత్తుకు గ్యారెంటీ పేరుతో చంద్రబాబు విడుదల చేసిన ట్రయల్ మేనిఫేస్టోతో జగన్ వెన్నులో వణుకు పుట్టిందన్నారు. నిరుద్యోగు లకు, మహిళలకు, రైతులకు ఈ మేనిఫెస్టోలో పెద్దపీట వేసిందన్నారు. ప్రధాన మహిళా మణుల అభ్యన్నతికి 3 సిలిండర్లు ఫ్రీ, జిల్లా పరిధి లో ఆర్టీసి బస్సుల్లో ఉచిత పయాణం, నిరుద్యోగులకు రూ 3 వేల నిరుద్యోగ భృతి అందిస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారన్నారు. అంతే కాకుండా పేద లను సంపన్నులను చేసే లక్ష్యతో పూర్ టు రిచ్, బీసిలకు రక్షణ చట్టం, ఇంటింటికి మంచి నీరు, అన్నదాతను అదుకునేందుకు రూ 20 వేల ఆర్థిక సాయం, మహిళ మహా శక్తి పథకం ద్వారా 18 ఏళ్లు నిం డిన మహిళలకు స్త్రీనిధి కింద నెలకు రూ 15 వేలు, తల్లికి వందనం పథకం కింద ఇంట్లో ఎంత మంది పిల్లలు చదువు తున్నా వారందరికి రూ 15 వే లు, యువగళం పథకం ద్వారా యువతకు 20 లక్షల ఉద్యోగాలు, యువగళం నిధి కింద నిరుద్యోగ యువ తకు నెలకు రూ 3 వేలు అందచే యడం జరుగుతుం దన్నారు. 2024 ఎన్నికలు టిడిపికి సెమీఫైనల్స్ లాంటివని ఈ ఎన్నికల్లో జగన్‌కు సమాధి కట్టేందుకు బూత్ కన్వీనర్లు, క్లస్టర్ ఇన్‌చార్జ్‌లదే కీలక ప్రాత అన్నారు. ప్రతి కార్యకర్త సైనికుడిలా పోరాడి పని చేసి చంద్రబాబును ముఖ్య మంత్రిని చేసు కోవాలని సూచించారు. సమావేశంలో మాజీ జడ్పిటిసి పిట్టా ఓబుళరెడ్డి, రాష్ట్ర బిసి సెల్ ప్రధాన కార్యదర్శి జెరిపిటి అంజినప్ప, మాజీ కన్వీనర్‌లు రాజారెడ్డి, రామానాయుడు, టిడిపి నాయకులు పీట్ల సుధాకర్ . బోర్‌వెల్ రమణ, మంకముతక మస్తానమ్మ, బడిశం రామాంజినేయులు, ఆర్ఎంపి జాకీర్, ఫెస్ట్ కంట్రోల్ ఆంజనే యులు, గంగాద్రి, సౌదీ నాగరాజు, శ్రీనివా సులు, చాంద్‌బాష, షబ్బీర్, అంజినప్ప, అంజన్‌రెడ్డి, బోయపల్లి శివారెడ్డి, కంచి సురేష్, ఇర్షాద్, జెరిపిటి ప్రసాద్, బ్రహ్మనాందరెడ్డి, రెడ్డెప్పతో పాటు టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్దు ఎత్తున పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మాజీ మంత్రి పల్లె

సామాజిక బాధ్యతగా బడివయస్సు పిల్లలను బడిలో చేర్పించాలి

- జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు

పుట్టపర్తి రూరల్,జూన్ 12, ప్రభాతవార్త

బడి వయస్సు పిల్లలను బడిలో చేర్పించడం ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా తీసుకోవాలని శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు పిలుపునిచ్చారు. సోమవారం ఉదయం ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం సందర్భంగా కార్మిక శాఖ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ర్యాలీని కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, విద్యద్వారానే సాధికారత సాధ్యమౌ తుందన్న విషయాన్ని గుర్తించి బడి ఈడు పిల్లలను పనికి ఉపయోగిం చకుండా బడిలో చేర్పించాలన్నారు. ఇందుకు ప్రజల్లో చైతన్యం తీసుకురావాలన్న ఉద్దేశ్యంతో ప్రపంచ వ్యాప్తంగా బాలకార్మిక వ్యతిరేక దినోత్సవాన్ని నిర్వహించుకుంటున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా చైల్డ్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనపై ప్రచురించి వాల్‌పోస్టర్‌ను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. పిల్లలు పనిలో కాకుండా బడిలో ఉండాలి..., పిల్లలు బడికి పెద్దలు పనికి, పిల్లలు చదువుకోడానికి, ఆడుకోవడానికి అవకాశం కల్పించండి, పిల్లల చదువే ప్రగతికి ముద్దు, పిల్లల హక్కు లను కాపాడండి తదితర నినాదాలతో కలెక్టర్ కార్యా లయం నుండి సత్యమ్మ గుడి వరు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో అసిస్టెంట్ కమీషనర్ సూర్య నారాయణ, టౌన్ డిఎస్‌పి వాసుదేవన్, ఐసిడిఎస్ సిబ్బంది, రెడ్స్ స్వచ్ఛంధ సంస్థ సభ్యులు, కార్మిక శ